
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 277 విశాఖపట్నం, 20 ఆగస్టు 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## అప్పన్న ఆలయంలో స్వర్ణ కాంతుల ధ్వజ స్తంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖనగరంలోని ప్రముఖ బంగారం, వస్త్రాల వ్యాపార సంస్థ అధినేత మావూరి వెంకటరమణ ధ్వజ స్తంభం స్వర్ణతాపడానికి అయ్యే ఖర్చును విరాళంగా సమర్పిస్తున్నారు. చెన్నైకి చెందిన స్మార్ట్ క్రియేషన్స్ సంస్థ ధ్వజస్తంభం స్వర్ణ తాపడం పనులు చేపట్టనుంది. ఈనేపథ్యంలో ధ్వజస్తంభం స్వర్ణతాపడం పనులు శుక్రవారం సాంప్రదాయంగా ప్రారంభమయ్యాయి. హిందు మతాన్ని అనుసరించి దేవాలయాలకు కొన్ని నిబంధనలు ఉంటాయి. అందులో భాగంగా ప్రధాన దేవతా విగ్రహం వుండే గర్భాలయం. ఇది గర్భగుడి ముందున్న ప్రదేశమైన అంతరాలయంతో పాటు ప్రధాన ఆలయం ఎదురుగా ఉండే ధ్వజస్తంభం. ఇది ఒక స్తంభం మాత్రమే కాదు.. ఆలయంలో మూలవిరాట్టు ఎంత ముఖ్యమో ధ్వజస్తంభం కూడా అంతే ముఖ్యం. ధ్వజస్తంభం ఉంటేనే దేవాలయానికి ఆలయత్వం ఉంటుంది. సాధారణంగా దీనిని కర్రతోగాని, రాయి తోగాని, లోహముతో గాని తయారు చేసి నిలబెడతారు. అలాంటి వాటికి స్వర్ణ తాపడం చేయిస్తే ఇక అది పెద్ద విశేషమే. అలాంటి ప్రయత్నమే సింహాచలం అప్పన్న ఆలయంలో జరుగుతోంది.

**కోటి ఎనభై లక్షల రూపాయలతో స్వర్ణ తాపడం పనులు ప్రారంభం**

దక్షిణ భారతదేశంలో ప్రముఖ శ్రీవైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి వారి దేవాలయం ధ్వజస్తంభం స్వర్ణతాపడం పనులు తాజాగా ప్రారంభమయ్యాయి. కోటీ ఎనభై లక్షల రూపాయల అంచనాతో ప్రస్తుతం ఉన్న రాగి రేకుపై బంగారు తాపడాన్ని చేయించనున్నారు. ఇందు కోసం కిలో ఆరువందల గ్రాముల బంగారం అవసరం కానున్నట్టు అంచనా వేశారు.

ఆగమశాస్త్రాన్ని అనుసరించి దాతలు విరాళాలు ఇచ్చినా మాత్రాన ధ్వజస్తంభం బంగారు కాంతులలీనాలంటే ఆగమ శాస్త్రాన్ని అనుసరించాల్సిందే. అందులో భాగంగా దేవాలయ అర్చకులు ధ్వజస్తంభం వద్ద పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, కలశావాహనం చేశారు.

48 అడుగుల ఎత్తయిన ఈ ధ్వజ స్తంభం పై ప్రస్తుతం ఉన్న రాగి రేకులను కూలీలు జాగ్రత్తగా తొలగిస్తున్నారు. నెలరోజుల్లో పనులు పూర్తి చేసి తీసుకువస్తామని కాంట్రాక్టర్ రామచంద్ర రెడ్డి తెలియజేసారు. ప్రస్తుతం ఉన్న ధ్వజస్తంభం పనుల నేపథ్యంలో కొన్ని లోపాలు ఉన్నాయని వాటిని సరిచేసి సంప్రదాయ బద్ధంగా తయారు చేయాలని వైదిక పెద్దలు సూచించినట్టు కాంట్రాక్టర్ తెలిపారు.

## ఆకట్టుకున్న ఫోటో జర్నలిస్టుల ఎగ్జిబిషన్

### ప్రారంభించిన జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఓ చిత్రం ఎన్నో కళ్ళను కట్టిపడేస్తుంది... ఓ చిత్రం ఎన్నో గుండెలను కదిలిస్తుంది... ఓ చిత్రం ఎన్నో మనసులను హత్తుకుంటుంది. ఓ చిత్రం ఎన్నో సంఘటనలకు, సంఘర్షణలకు వేదికవుతుంది... విభిన్న చిత్రాలను ప్రజలకు అందించే మహోన్నత వేదిక గా విశాఖ జి వి ఎం సి మ్యూజియం నిలిచింది. వైజాగ్ ఫోటో గ్రాఫర్స్ జర్నలిస్టుల అసోసియేషన్ ( విపిజేఏ) ఆధ్వర్యంలో అనేక సందేశాత్మక అవార్డులు దక్కిన ఫోటోలతో ఎగ్జిబిషన్ ను శనివారం జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ సాయి కాంత్ వర్మ చేతుల మీదుగా ప్రారంభించారు. మానవీయకోణం, సంఘటనల చిత్రీకరణ, చారిత్రక ప్రాధాన్యత కలిగిన చిత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఫోటో ఎగ్జిబిషన్లో అనే చిత్రాలను కమిషనర్ తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. అనేక ఫోటోలు ఆలోచింపజేశాయన్నారు. ప్రకృతిలో అరుదైన చిత్రాలతో పాటు

(మిగతా 2లో)

## టీటీడీ బోర్డు మెంబర్ ఎవరికి దక్కేనో..



**తిరుపతి:** ఆంధ్రపదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇప్పుడు పెద్ద చిక్కే వచ్చి పడింది. తిరుమల తిరుపతి దేశస్థానంలోని ఆ పదవి మాకు ఇవ్వాలంటే మాకే ఇవ్వాలని ప్రెషర్ పెడుతున్నారు పార్టీలోని కొందరు నాయకులు. ఆ ఒత్తిడి కేంద్రంలో పెద్ద పెద్ద దిగ్గజాల దగ్గరి నుంచి పొరుగు రాష్ట్రాలు సమీప రాష్ట్రాల పెద్దల నుంచి వస్తుంది. వీరంతా సిఫారసులు చేస్తుంటే ఎవరికి ఆ పదవులు ఇవ్వాలి అనే దానిపై తర్జన భర్జన పడుతున్నారు అధికార పార్టీ పెద్దలు. ఆ పదవి మరేదో కాదు, ఎంతో ప్రతిష్టాత్మకమైన టీటీడీ బోర్డ్ మెంబెర్స్ పదవి. దీని కోసం ఆశావహుల సంఖ్య నానాటికీ పెరిగిపోవటం, రికమండేషన్ లిస్టు కూడా ఎక్కువై పోవటంతో టీటీడీ బోర్డ్ మెంబెర్స్ జాబితాను తయారు చేయటం తలకు మించిన భారంగా మారింది. అయితే ఇప్పటికే జాబితా సిద్ధం చేయటం కోసం పలు మార్లు పార్టీ పెద్దలలో సీఎం జగన్ సమావేశం అయ్యారు. అయినా లిస్ట్ ఇంకా ఫైనల్ కాలేదు. వచ్చే రెండు మూడు రోజుల్లో జాబితా రిలీజ్ చేస్తామని సజ్జలు రామకృష్ణ రెడ్డి ఇటీవలే అన్నారు. తిరుపతి తిరుమల దేశస్థానం బోర్డ్ చైర్మన్‌తో పాటు టీటీడీ బోర్డు మెంబర్లు 25 మంది వుంటారు. తాజాగా టీటీడీ చైర్మెన్‌గా భూమన కరుణాకర రెడ్డిని నియమించిన సంగతి తెలిసిందే. ఇక మిగతా 24 మంది బోర్డ్ మెంబెర్స్‌ను నియమించాల్సి వుంది. ఈ లిస్టులో కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర నుంచి ఆలయ అభివృద్ధికి పాటు పడుతున్న పారిశ్రామిక వేత్తలకు కూడా చోటు కల్పించాల్సి వుంది. ఇంతే కాక వివిధ సామాజిక వర్గాల వారికి కూడా టీటీడీ బోర్డ్ మెంబర్లుగా ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో టీటీడీ బోర్డు కూర్పు అన్నది ఇప్పుడు కష్టంగా మారింది.

కాగా, ఎమ్మెల్యే కోటాలో ఏపీ నుంచి పేర్ని నాని, ద్వారంపూడి చంద్ర శేఖర్ రెడ్డి, అలజంగి జోగారావుకి బోర్డ్ మెంబర్లుగా అవకాశం దక్కనుందని ప్రచారం సాగుతోంది. అలాగే పశ్చిమ గోదావరి జిల్లా నుంచి సుబ్బరాజు, రంగావతి.. రాయలసీమ నుంచి ఆనందరెడ్డి సహా రాష్ట్రంలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రముఖులను.. కర్ణాటక నుంచి సిద్ధరామయ్య కోటలో దేశ్‌పాండేని తీసుకోనున్నారన్న చర్చలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ ఎంత వరకు నిజమో, లేదో ఇంకా తెలియాల్సి ఉంది.

## ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్‌లో భారీ అగ్నిప్రమాదం

### ఆగివున్న రైలులో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు



**బెంగుళూరు :** అయితే, ఆగివున్న రైల్లో మంటలు ఎలా వ్యాపించాయి. ఈ ప్రమాదానికి కారణాలేంటో తెలియాల్సి ఉంది. రైలులో మంటలు చెలరేగడంతో రైల్వే స్టేషన్‌లోని ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. రైల్వే స్టేషన్‌లో వ్యాపించిన పొగలు మెజెస్టిక్ బస్టాండ్‌లోకి స్పష్టంగా కనిపించాయి. స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రమాదంపై

(మిగతా 2లో)

## ఏపీలో సర్పంచ్, వార్డు సభ్యుల ఉప ఎన్నికలు..



అమరావతి: ఏపీలో 35 సర్పంచ్, 245 వార్డు సభ్యుల స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు ఒక్కొక్కటిగా విడుదలవుతున్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉంద్రాజవరం మండలం ధమ్మెన్నులో పంచాయతీ వార్డు సభ్యుడి ఉప ఎన్నికలో తెదేపా బలపరిచిన అభ్యర్థి మట్టపర్తి అచ్యుత రామయ్య 27 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కొవ్వూరు మండలం 8వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికలో జనసేన బలపరిచిన అభ్యర్థి కొడమంచిలి నాగమణి 31 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. వివిధ చోట్ల గెలుపొందిన అభ్యర్థుల వివరాలను పరిశీలిస్తే కృష్ణాజిల్లా, పెనమలూరు నియోజకవర్గ పరిధిలోని గండిగుంట గ్రామంలో పదో వార్డుకు జరిగిన ఉపఎన్నికలో తెదేపా బలపరిచిన వీరంకి పాండురంగారావు 31 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

ఏలూరు జిల్లా పోలవరం మండలం చేగొండపల్లి ఆరో వార్డు ఉప ఎన్నికలో తెదేపా బలపరిచిన అభ్యర్థి మూలం రాజు విజయం సాధించారు.

పశ్చిమ గోదావరి తణుకు మండలం తేతలి 8వ వార్డుకు హోరాహోరీగా జరిగిన ఎన్నికలలో తెదేపా బలపరచిన కోట దుర్గా రావు 9 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

అనకాపల్లి జిల్లా యస్ రాయవరం మండలం లింగరాజుపాలె 5వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికలో తెదేపా మద్దతుదారు కుప్పలా నాగనూక గౌరి 11 ఓట్ల తేడాతో గెలుపొందారు.

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం

(మిగతా 2లో)

## భీమిలి రోడ్ల విస్తరణ పై ప్రత్యేక దృష్టి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి కూడలి రోడ్డులను విస్తీర్ణముపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. శనివారం ఆయన భీమిలి జోన్ గంటస్తంభం, ఇంపీరియల్ బ్యాంక్, తగరపువలస బీచ్ రోడ్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన

(మిగతా 2లో)

## గన్నవరం ఎమ్మెల్యే కాన్వాయ్‌కి ప్రమాదం



గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కాన్వాయ్కు ప్రమాదం జరిగింది. తెలంగాణలోని సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం కాశింపేట వద్ద (విజయవాడ - హైదరాబాద్ 65 జాతీయ రహదారిపై) ఈ ఘటన జరిగింది. పలు పనుల నిమిత్తం ఇవాళ ఎమ్మెల్యే వంశీ తన కాన్వాయ్లో విజయవాడ నుంచి హైదరాబాద్ బయలుదేరారు. మార్గమధ్యంలో కాన్వాయ్ ప్రమాదానికి గురైంది. కాన్వాయ్లోని చివరి రెండు వాహనాలు ఒకదానికొకటి పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని సమాచారం. రెండు వాహనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి.


కళావేదిక
కల్చరల్ & ఛారిటబుల్ ట్రస్ట్
ఆధ్వర్యంలో
టి.వి. నాగేశ్వరరావు (సహి) విరచిత
సమాజ చైతన్య దీపికలు
వచన కవితా సంపుటి
పుస్తక ఆవిష్కరణ సభ
పౌర గ్రంథాలయం, హాల్ నెం. 2, ద్వారకానగర్, విశాఖపట్నం.
తేది 20-08-2023 ఆదివారం ఉ॥ 10:00 గం॥లకు
సభాధ్యక్షులు : డా॥ నండూరి రామకృష్ణ గారు
వ్యవస్థాపక అధ్యక్షులు, కళావేదిక
ముఖ్య అతిథి : పద్మశ్రీ డా॥ కూటికుప్పల సూర్యారావు గారు
ప్రముఖ వైద్యులు, రచయిత
పుస్తక విశ్లేషకులు : డా॥ దామెర వెంకట సూర్యారావు గారు
ప్రముఖ రచయిత మరియు సాహితీ విశ్లేషకులు
ఆత్మీయ అతిథి : కల్నల్ ఎ.కె. సుబ్బారావు గారు
అధ్యక్షులు, గ్రేటర్ విశాఖ సిటీజన్స్ ఫోరమ్
విశిష్ట అతిథి : వంకాయల సన్యాసిరాజు (తాతాజీ)
అధ్యక్షులు, భారత వికాస్ పరిషత్, ఎ.పి., విశాఖపట్నం.
అందరూ ఆహ్వానితులే
శ్రీమతి శ్రీమణి - కార్యదర్శి
శ్రీ అరుణం - నిర్వాహకులు
డా॥ బి. రజని - సంయుక్త కార్యదర్శి

# వలస కార్మికుల కోసం ప్రత్యేక రైళ్ళు



ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని భారతీయ రైల్వే ఎప్పటికప్పుడు ప్రత్యేక రైళ్లను నడుపుతూ ఉంటుంది. వీటిల్లో ఛార్జీలు సాధారణ రైలు ఛార్జీలకంటే కొంచెం ఎక్కువ ఉంటాయి. అయితే ఎప్పుడెప్పుడు, ఎక్కడి నుంచి ఎక్కడకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారనే విషయం చాలామందికి తెలియదు. అతికొద్ది మందికి మాత్రమే తెలుసుంటాయి. అలా కాకుండా సంవత్సరం పొడవునా వలస కార్మికుల కోసం ప్రత్యేక రైళ్లు నడపాలని భారతీయ రైల్వే నిర్ణయించింది.

వీటికి ఇంకా పేరు ఖరారు చేయలేదు. ఏ రాష్ట్రాల నుంచి ఎక్కువమంది వలస పోతున్నారు? ఏ రాష్ట్రాలకు వెళుతున్నారు? ఎప్పుడు తిరిగివస్తున్నారు? తదితర విషయాలపై సర్వే చేసింది. కార్మికులు తమ సొంతూళ్లకు తిరిగి వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించింది. జనరల్ బోగీల్లో గంటల తరబడి ప్రయాణం చేస్తున్నారని, ఇది వారికి ఒకరకంగా శిక్షలాంటిదేననే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. వీరిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయబోతున్న ప్రత్యేక రైళ్ల ల్లో స్లీపర్, జనరల్ బోగీలే ఉంటాయి.

ఏసీ బోగీలుండవు. 22 నుంచి 26 కోచ్ లు ఉండే అవకాశం ఉంది. దీనిపై ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. ఈ రైళ్లకు ఎల్‌హెచ్‌బీ కోచ్‌లను ఏర్పాటు చేస్తారు. త్వరలోనే అధికారిక ప్రకటన విడుదల చేయడానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. యూపీ, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ నుంచి ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, అస్సాం, ఒడిశా, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వసల కార్మికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ రైళ్లను శాశ్వత ప్రతిపాదికన నడపనున్నారు. ఇవి అందుబాటులోకి వచ్చిన తర్వాత రోజువారీ రైళ్లపై రద్దీ ఒత్తిడి తగ్గుతుందంటున్నారు.

## మంగళగిరి నియోజకవర్గంలో 2,500 కి.మీ పూర్తి చేసుకున్న నారా లోకేశ్ పాదయాత్ర



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నేడు మంగళగిరి నియోజకవర్గంలో పునఃప్రారంభమైంది. నిన్న ఒక్కరోజు కోర్టు పని కారణంగా పాదయాత్రకు విరామం ఇవ్వగా... ఇవాళ రాజధాని ప్రాంతంలోని చంద్రబాబు నివాసం నుంచి లోకేశ్ తన పాదయాత్రను తిరిగి ప్రారంభించారు.

ఇవాళ నియోజకవర్గంలో లోకేశ్ యువగళం పాదయాత్ర 2,500 కి.మీ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా, టీడీపీ అధికారంలోకి వచ్చాక తాము చేసే పనులను తెలుపుతూ లోకేశ్ తాడేపల్లిలో శిలాఫలకం ఆవిష్కరించారు.

మంగళగిరి నియోజకవర్గంలో 20 వేల ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పేదల ఇళ్ల స్థలాలు క్రమబద్ధీకరిస్తామని, అసైన్డ్, కొండ, వాగు, అటవీ, రైల్వే భూముల్లోని స్థలాలు క్రమబద్ధీకరిస్తామనే హామీతో శిలాఫలకం ఆవిష్కరించారు.

కాగా, లోకేశ్ యువగళం పాదయాత్ర ఈ సాయంత్రం ఉమ్మడి కృష్ణా జిల్లాలో ప్రవేశించింది. టీడీపీ యువనేత రాకతో ప్రకాశం బ్యారేజి జనసంద్రంలా మారింది. లోకేశ్ కు 150కి పైగా పడవలతో స్వాగతం పలికారు.

# ఇంటింటికీ ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్



రాయ్‌పూర్: ఈ ఏడాది తెలంగాణ సహా అయిదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. అక్టోబర్/నవంబర్‌లల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. డిసెంబర్ నాటికి కొత్త ప్రభుత్వాలు ఏర్పాటు కావొచ్చు. ఈ ఎన్నికలను ఎదుర్కొనడానికి అన్ని పార్టీలు కసరత్తు సాగిస్తోన్నాయి. కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ, తెలంగాణలో భారత్ రాష్ట్ర సమితి.. సర్వశక్తులను ఒడ్డుతున్నాయి.

తెలంగాణతో పాటు రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరంలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లల్లో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఈ రెండు రాష్ట్రాల్లో అధికారాన్ని నిలుపుకోవడంతో పాటు మిగిలిన చోట్ల కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలపై అటు ఆమ్ ఆద్మీ పార్టీ కన్నేసింది. అధికారంలోకి రావడానికి కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్‌కే పరిమితమైన ఆమ్ ఆద్మీ పార్టీ.. తన పరిధిని మరింత పెంచుకోవడానికి ఈ అయిదు రాష్ట్రాల ఎన్నికలను ఒక అవకాశంగా భావిస్తోంది. దీనికి అనుగుణంగా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటోంది.

ఈ క్రమంలో- ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. ఇవ్వాళ ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రాయ్‌పూర్ సహా పలు చోట్ల రోడ్ షోలను నిర్వహించారు. రాయ్‌పూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సభలో కీలక హామీలు ఇచ్చారు అరవింద్ కేజ్రీవాల్. ఛత్తీస్‌గఢ్‌లో తాము అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికీ, ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి గృహావసర విద్యుత్ కనెక్షన్‌కూ 300 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేస్తామని అన్నారు. ఒక్క రూపాయి కూడా బిల్లును వసూలు చేయబోమని స్పష్టం చేశారు.

విద్యుత్ ఉత్పత్తిలో ఛత్తీస్‌గఢ్ మిగులు రాష్ట్రం అని, పొరుగు రాష్ట్రాలకు కావాల్సినంత కరెంట్‌ను విక్రయిస్తోందని కేజ్రీవాల్ చెప్పారు. ఈ రంగంలో అగ్రగామిగా ఉంటోందని పేర్కొన్నారు. మిగులు విద్యుత్‌ను ప్రతి ఇంటికీ 24 గంటల పాటు ఉచితంగా అందిస్తామని కేజ్రీవాల్ చెప్పారు. 24 గంటల పాటు ఉచితంగా ఎలా సరఫరా చేస్తారనే మేజిక్.. తనకు మాత్రమే తెలుసునని అన్నారు.

## పంచాంగం

ఆదివారం 20-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
శ్రావణ మాసం

**తిథి : శు. చవితి రా. 08.47**

**నక్షత్రం : హస్త రా. 02.17**

**వర్జ్యం : ఉ. 09.25 ల 11.07**

## ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా కావాలన్నదే మా నినాదం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం పార్టీ కార్యాలయంలో మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక హెూదాను తాకట్టు పెట్టింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు బొత్స సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా కావాలన్నదే మా నినాదం అన్నారు.

చంద్రబాబు టైములో రైతుల హత్యలు ఆకలి చావులో జరగలేదని నిరూపించగలరా సెల్ ఫోన్ నేనే కనిపెట్టానని డబ్బా పలుకుతున్న చంద్రబాబు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలు పెట్టి ప్రజల సొమ్ములను దోచుకున్నారని ఆరోపించారు.

దోపిడీ వ్యవస్థ చంద్రబాబు టైములో ఎక్కువగా జరిగిందన్నారు. చంద్రబాబు నాటి పాలనకి నేటి జగన్ పాలనకి బేరేజ్ వేస్తే ఎవరు పాలన బాగుంటుందో ప్రజలే తెలుసుకుంటారన్నారు. ఋషికొండ అనేది ప్రభుత్వ నిబంధనల ప్రకారమే కడుతున్నాము. ప్రభుత్వ భవనాలే నిర్మిస్తున్నామని తేల్చి చెప్పేశారు బొత్స సత్యనారాయణ. గతంలోనే ఋషికొండపై నిర్మాణాలు ప్రభుత్వ భవనాలు కడుతున్నామని చెప్పాము కదా దానిపై పవన్ ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజల వైసిపి పాలనను హర్షిస్తారు తప్ప మిగతా పార్టీల పాలనలు ఏనాడు అర్పించలేదన్నారు. విద్యా వైద్య ఇలా చెప్పుకుంటే చాలా ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామన్నారు. దేశ ప్రజలందరూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు చూస్తున్నారన్నారు.

రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం వాడుకున్నారన్నారు. చంద్రబాబు పవను సహనం పాటించి మాట్లాడాలి అన్నారు. ఎంత అరాలన్న ఈ ఆరు నెలల తర్వాత అరవడానికి ఏమి ఉండదని చంద్రబాబు పవన్ ని ఉద్దేశించి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు చేశారు. నాలుగు సంవత్సరాల పాలనకి 40 సంవత్సరాల కి పాలనకి మధ్యనున్న తేడా మేమే చెప్పగలమంటూ అన్నారు. సామాన్య ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచేందుకే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు ఏం మాట్లాడుకున్నా ప్రజా సంక్షేమ ధ్యేయంగా వైఎస్సార్ ప్రభుత్వం నడుస్తుందన్నారు.

# 8 నెలల వయసులోనే నోబెల్ రికార్డ్.. 300 ఫోటోలను, 30 దేశాలను అలవోకగా గుర్తిస్తున్న చిన్నారి



**హైదరాబాద్:** సాధారణంగా ఓ 8 నెలల పసిపాప ఏం చేస్తుంది..? పాల బుగ్గల నవ్వులతో అలరిస్తూ అప్పుడే బుడిబుడి అడుగులు వేయడం నేర్చుకుంటుంది.. ఇంకా తన తల్లిదండ్రులను కూడా సరిగా గుర్తుపట్టలేని స్థితిలో ఉంటుంది. కానీ హైదరాబాద్‌కి చెందిన ఓ చిన్నారి మాత్రం అందుకు పూర్తిగా భిన్నం. 8 నెలల వయసులోనే అత్యంత మెండైన గ్రాహకశక్తితో అబ్బురపరుస్తోంది.. ఈ 8 నెలల వయసులోనే నోబెల్ ప్రపంచ రికార్డు బుక్‌లో స్థానం సంపాదించి ఔరా అనిపించింది. ఇంతకీ ఎవరా పాప..? ఆ పాపకు ఉన్న ప్రత్యేకత ఏంటి అనే కదా మీ డౌట్..? హైదరాబాద్ సమీపంలోని మల్కాజిగిరి బలరాం నగర్‌లో నివసించే లక్ష్మి ప్రసన్న, మణికంఠ దంపతులకు 8 నెలల కుమార్తె.. పేరు అధ్యశ్రీ.. పుట్టిన రోజు నుండి చిన్నారి ఎంతో యాక్టివ్‌గా ఉంటోంది. మొదటి రెండు నెల వయసులోనే ఈ చిన్నారికి అద్భుతమైన గ్రహక శక్తి ఉందని గ్రహించారు తన తల్లిదండ్రులు. అంతే తమ పాపకు శిక్షణ ఇవ్వడం మొదలుపెట్టారు లక్ష్మి ప్రసన్న దంపతులు. మూడు నెలల వయసు నుండి పాపకు వివిధ రకాల వస్తువులు, ఫోటోలు దేశాలకు సంబంధించిన జెండాలను ముందు ఉంచి శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు.. ఇలా క్రమక్రమంగా పాపకు వస్తువులను గుర్తు పట్టడం, పోటోలను గుర్తించడం అలవాటు అయింది.

ప్రస్తుతం పాప వయసు 8 నెలలు.. ఇప్పుడు పాప గ్రహక శక్తిని చూసి తల్లిదండ్రులే కాదు, స్థానికులు కూడా ఆశ్చర్యపోతున్నారు.. 8 నెలల వయసుకే చిన్నారి అధ్యశ్రీ సుమారు 3 వందల వివిధ రకాల ఫోటోలను గుర్తిస్తోంది. వస్తువులు, పూలు, పళ్ళు, కూరగాయలు ఇలా వివిధ రకాల పోటోలను చాలా తేలిగ్గా గుర్తుపడుతు అబ్బుర పరుస్తోంది..ఇదే కాకుండా సుమారు ముప్పై దేశాలకు చెందిన ఆయా దేశాల జాతీయ జెండాలను సైతం గుర్తు పడుతోంది.. దీంతో తల్లిదండ్రులు పాప గ్రాహక శక్తిని రికార్డ్ చేసి నోబెల్ ప్రపంచ రికార్డు బుక్ కోసం పంపారు. పాపకు ఉన్న గ్రాహక శక్తిని పరిగణలోకి తీసుకున్న నిర్వాహకులు నోబెల్ ప్రపంచ రికార్డు బుక్‌లో స్థానం కల్పించారు. ఇదే కాకుండా రకరకాల సంస్థలు పాప ఆధ్యశ్రీ తెలివి తేటలను మెచ్చి అనేక అవార్డులు, మెడల్స్‌ను బహూకరించారు. కుమార్తె గ్రాహక శక్తికి చిన్నారి ఆధ్యశ్రీ తల్లిదండ్రులు మురిసిపోతున్నారు..ఇలాంటి అసాధారణ గ్రాహక శక్తి ఉన్న చిన్నారులు గతంలో పలు రికార్డుల్లో చోటు దక్కించుకున్న అధ్యశ్రీ అందులో అత్యంత చిన్న వయస్కురాలు కావడం గమనార్హం. ఈ క్రమంలోనే అంబేద్కర్ కోనసీమజిల్లా రావులపాలెంకు చెందిన లక్ష్మీ వర్ణిక అనే 12 నెలల చిన్నారి రకరకాల వస్తువులు, పండ్లు, కూరగాయలు అన్నింటినీ గుర్తుపడుతూ టకటకా వాటి పేర్లు చెప్పేస్తుంది. అంతేకాదు ఈ చిన్నారి భగవద్గీతలోని శ్లోకాలను చెబుతోంది.. లక్ష్మీ వర్ణిక వయసు సంవత్సరం అయితే అధ్యశ్రీ వయసు కేవలం 8 నెలలే.. అధ్యశ్రీను మరింత ప్రోత్సహిస్తాం అని తల్లిదండ్రులు అంటున్నారు.

# ఆక్వారైతులకు మద్దతు ధరతోపాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఆక్వా రైతులకు, మత్స్యకారులకు మంచి మద్దతు ధరతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా దేశీయ మార్కెటింగ్‌లో చేపలు, రొయ్యల వినియోగాన్ని పెంచే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రధాన మంత్రి మత్స్య సంపద యెజన(పీఎంఎంఎస్) కింద 2021-22 సంవత్సరానికి సంబంధించి రూ. 22.99 లక్షల విలువైన ఇన్సులేటెడ్ వాహనాన్ని శనివారం కాకినాడ కలెక్టరేట్ లో రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమలు, మత్స్య శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జ్ మంత్రి డా. సీదిరి అప్పలరాజు..జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా, కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగాగీత, పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్దిదారుడు కాశీ జానకి రామ్ కు వాహన తాళం అందజేశారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

## ఆకట్టుకున్న ఫోటో జర్నలిస్టుల ఎగ్జిబిషన్



అనేక సంఘటనలు తో కూడిన ఛాయాచిత్రాలు ఎంతో అద్భుతంగా ఆవిష్కరించిన ఫోటోగ్రాఫర్స్ ను ఈ సందర్భంగా కమిషనర్ అభినందించారు. జ్యోతి ప్రజల్వన చేసి ఫోటో ఎగ్జిబిషన్ తిలకించిన అనంతరం విద్యార్థులతో కమిషనర్ ముచ్చటించారు. జి వి ఎం సి ఎడిషనల్ కమీషనర్ శ్రీనివాసరావు, డాక్టర్ జహీర్ అహమ్మద్ ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన చిత్రాలను తిలకించారు. నగరంలోని వివిధ పాఠశాలకు చెందిన సుమారు రెండు వేలమంది విద్యార్థులు,నగర వాసులు ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన ఫోటోలను తిలకించారు . 26 మంది ఫోటో గ్రాఫర్ లు ఈ ఎగ్జిబిషన్ లో పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో వైజాగ్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు పివిఎన్ మూర్తి, కార్యదర్శి జి తిరుపతిరావు తో పాటు ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కె ఆర్ దీపక్, కే రామకృష్ణ, ఎస్కే రఫీ, రాజా , విజయ్ కుమార్, మురళి, శ్రీను, విశ్వేశ్వర్ రెడ్డి, రాజేష్ , వేణు, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్‌లో భారీ అగ్నిప్రమాదం

దర్యాప్తు చేపట్టారు రైల్వే అధికారులు తెలిపారు.

మరో రైలు ప్రమాదం ప్రయాణికుల్లో తీవ్ర కలకలం రేపింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ కెఎస్ఆర్ బెంగళూరు ఉద్యాన్ డైలీ ఎక్స్‌ప్రెస్ (రైలు)లో మంటలు చెలరేగాయి. రైలు ఇంజన్ నుండి పొగలు రావడాన్ని స్టేషన్ అధికారులు గమనించి, అలారం మోగించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. బెంగళూరు రైల్వే స్టేషన్‌లో ఆగి ఉన్న ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్ రైలులో శనివారం ఉదయం ఈ అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలు వ్యాపించిన సమయంలో రైలులో ప్రయాణికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. సౌత్ వెస్టర్న్ రైల్వే పీఆర్ఓ అనీశ్ హెగ్డే తెలిపిన వివరాల ప్రకారం.. బెంగళూరులోని క్రాంతివీర సంగొల్లి రాయణ్ణ రైల్వే స్టేషన్‌లో ప్రమాదం జరిగింది. ఈ శనివారం ఉదయం 5.45 గంటలకు ప్లాట్‌ఫారమ్ నంబర్ 3పైకి చేరుకుంది ఉద్యాన్ ఎక్స్‌ప్రెస్ రైలు. ఆగి ఉన్న ఈ రైలులోని బి1, బి2 బోగీలలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఉదయం సుమారు 7.10 గంటల సమయంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఉదయం సుమారు 7.35 గంటలకు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేశారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు.

## ఏపీలో సర్పంచ్, వార్డు సభ్యుల ఉప ఎన్నికలు..

గాదంపాలెం పంచాయతీ రెండో వార్డుకు జరిగిన ఎన్నికలో వైకాపా బలపరిచి రాజేశ్వరి 3 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం దొంగరావిపాలెం 7వ వార్డు ఉప ఎన్నికల్లో తెదేపా బలపరిచిన అభ్యర్థి కుడిపుడి ప్రసాద్ 48 ఓట్లతో గెలుపొందారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం దొంగరావిపాలెం 7వ వార్డు ఉప ఎన్నికల్లో తెదేపా బలపరిచిన అభ్యర్థి కుడిపుడి ప్రసాద్ 48 ఓట్లతో గెలుపొందారు. పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం కస్పా పెంటపాడు 5వ వార్డు ఎన్నికలో తెదేపా బలపరిచిన కాకి రామకృష్ణవేని 128 ఓట్ల తేడాతో గెలుపొందారు. గుంటూరు జిల్లా తెనాలి మండలం హాఫ్ పేట 7వ వార్డులో తెదేపా మద్దతుదారువల్లూరు శివానందం విజయం సాధించారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం గ్రామ సర్పంచ్‌గా వైకాపా బలపరచిన వేము రాజు 320 ఓట్ల ఆదిక్యంతో గెలుపొందారు. వైఎస్సార్ జిల్లా రాజుపాలెం 9వ వార్డు ఉప ఎన్నికలో తెదేపా మద్దతుదారు ఓబులేసు వైకాపా బలపరిచిన అభ్యర్థిపై 42 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఏలూరు జిల్లా దెందులూరు మండలం గోపన్నపాలేంలో 11 వార్డులో తెదేపా బలపరిచిన అభ్యర్థి సత్యనారాయణ గెలుపు.

**నెల్లూరు:** రాపూరు మండలం పులిగిలపాడులో వార్డు ఎన్నికలో తెదేపా బలపరిచిన నిమ్మల రాజమ్మ వైకాపా మద్దతుదారుపై 23 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. జలదంకి మండలం వేములపాడు 7వ వార్డును తెదేపా బలపరిచిన పాట్లూరి ఆదిలక్ష్మి 34 ఓట్ల మెజార్టీతో సొంతం చేసుకున్నారు. కొండాపురం మండలం సాయిపేట 3వ వార్డులో తెదేపా మద్దతుదారు సానంంగుల రవి 65 ఓట్ల తేడాతో గెలుపొందారు. చేజర్ల మండలం పాతపాడు ఐదో వార్డు ఎన్నికలో తెదేపా, వైకాపా మద్దతుదారులిద్దరికీ.. సమానంగా 32 ఓట్లు వచ్చాయి. రీకౌంటింగ్ నిర్వహించారు.

**అనంతపురం:** గార్లదిన్నె మండలం బూదేడు గ్రామపంచాయతీ 9 వార్డు ఎన్నికల్లో వైకాపా బలపరిచిన అభ్యర్థి సుంకమ్మ 21 ఓట్లతో విజయం సాధించారు. యల్లనూరు మండలం బొప్పేపల్లి గ్రామ పంచాయతీ 3వ వార్డు సభ్యుడిగా వైకాపా బలపరిచిన అభ్యర్థి మంజుల లీలావతి 65 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. యల్లనూరు మండలం జంగం పల్లి గ్రామ సర్పంచి ఉప ఎన్నికల్లో తెదేపా బలపరిచిన అభ్యర్థి కుళ్ళాయప్ప నాయుడు 18 ఓట్లతో విజయం సాధించారు.

**బాపట్ల:** కొల్లూరు మండలం చిలుమూరు 4వ వార్డులె తెదేపా విజయం టీడీపీ విజయం కొల్లూరు మండలం దోనేపూడి 5వ వార్డులో తెదేపా గెలుపు. అమర్తలూరు మండలం మూల్పురులో 2వార్డులో తెదేపా, 4వార్డులో వైకాపా మద్దతుదారులు విజయం సాధించారు.

వేమూరు మండలం వరాహపురం పదో వార్డులో వైకాపా మద్దతుదారు గెలుపొందారు. కర్లపాలెం మండలం బుద్దాం 6వ వార్డు ఉప ఎన్నికలో తెదేపా మద్దతుదారు నర్రా వెంకటేశ్వర్లు 28 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

పోలింగ్ సందర్భంగా పలు చోట్ల వైకాపా కార్యకర్తలు.. తెదేపా వర్గీయులపై దాడికి పాల్పడ్డారు. ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం వీరమ్మకుంట పంచాయతీ ఎన్నికల్లో ఉద్రికత్త నెలకొంది. వైకాపా కార్యకర్తలు.. తెదేపా కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారు. వైకాపా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి దగ్గరుండి మరీ తమపై దాడులు చేయిస్తున్నారని తెలుగు దేశం కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే, తెదేపా నేత చింతమనేని ప్రభాకర్‌ను గ్రామంలోకి రాకుండా పోలీసులు అడ్డుకున్నారు.

## భీమిలి రోడ్ల విస్తరణ పై ప్రత్యేక దృష్టి

భీమిలి జంక్షన్ రోడ్లు ఇరుకుగా ఉన్నందున వీటిని విస్తరించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. భీమిలిలో 40 అడుగుల రోడ్లు, 60 అడుగులు రోడ్లు విస్తరణ చేయుటకు అవకాశాలను పరిశీలించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. అలాగే భీమిలి మార్కెట్ను ఆధునికరించాలని ఆదేశించారు. భీమిలిలో ఉన్న దుకాణాలు శిథిలా వ్యవస్థలో ఉన్నందున వాటిని తొలగించారని, ఆస్థానంలో మరల దుకాణాలు నిర్మించి వ్యాపారం చేసుకునేందుకు ఇవ్వాలని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. భీమిలి పరిసరాలలో వ్యర్థాలు, చెత్త పోగులు కనిపిస్తున్నాయని, పారిశుధ్యంపై అలసత్వం ప్రదర్శించకుండా ఎప్పటి వ్యర్థాలను అప్పుడే తొలగించాలని, పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని, దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలు పొడిగా ఉంచుకొని నీటి నిలువలు లేకుండా చూడాలని స్థానికులకు తెలియజేస్తూ, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించాలని వార్డులలో కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి చెత్త నిలువలు లేకుండా చేయాలని, ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయాలని ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, పర్యవేక్షక ఇంజనీరు శ్యాంసన్ రాజు, ఎసిపి శ్రీనివాస్, స్మార్ట్ సిటీ కార్యనిర్వాహక ఇంజనీర్ సుధాకర్, టిపిఎస్, శానిటరీ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మిలతో మొదటి శుక్రవారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రావణమాసం అంటే లక్ష్మీదేవికి చాలా ఇష్టం ఎందుకు అంటే లక్ష్మీ పతి అయిన మహా విష్ణువు శ్రావణమాసం,శ్రవణ నక్షత్రంలో జన్మించారు అందుకే వరలక్ష్మి వ్రతం చేసి నప్పుడు విష్ణుమూర్తిని కూడా పూజిస్తే ఆ తల్లి యేంతో ముచ్చట పడుతుంది

లక్ష్మీదేవి ఒకరినే పూజిస్తే ఆ తల్లికి కోపం వస్తుంది అందుకే లక్ష్మీనారాయణ ని పూజిస్తే లక్ష్మీదేవి ఐశ్వర్యం ఇస్తుంది.

ఆ చల్లనితల్లి కరుణ మనపై ఉంటుంది.

శ్రావణ శుక్ర మొదటి వారం లో అష్ట లక్ష్మి లు ప్రతిష్ట చేసాము. ఆ అష్ట లక్ష్మి అనుగ్రహం కూడా మన పైన ఉండాలి ,ఉంటే మన జీవితం లో సంతానం ఆరోగ్యం ఐశ్వర్యం అన్ని ఉంటాయి

అందుకే అమ్మవారి అనుగ్రహం ఉండాలి అని శ్రావణమాసం లో మనమందరం వర లక్ష్మీ వ్రతం చేసుకుంటాము... ఈ కార్యక్రమం రామ టాకీస్ ఏరియాలో ఒక గృహమలో నెలకొల్పారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో 108 మంది ముత్తైదువులు తాంబూలాలు స్వీకరించారు కార్యక్రమం బేమరిశెట్టి అర్జున్, మాధురి దంపతులు నిర్వహించారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

మెటీరియల్స్ సరఫరా

(1) టెండరు నెం. 30235621, తేదీ: 11.08.2023

పని పేరు: ఎలక్ట్రిక్ పాయింట్ మిషన్ నాన్-ట్రైలబుల్ టైపు స్పెసిఫికేషన్ నెం. IRS-S-24/2002 Amendment-1 లేదా తాజా ప్రకారం ధృవీకరించబడి 220 MM త్రో తోపాటు గ్రౌంట్ కనెక్షన్ మరియు క్లాంప్ లాక్స్ సెట్స్ డ్రాయింగ్ నెం. RDSO/S-3454 ALT-Aవెర్షన్-1 మరియు స్టాండర్డ్ టూల్ కిట్ సెట్ ప్రతి 4 పాయింట్ మిషన్ కొరకు. తనిఖీ చేయువారు: TPI ఏజన్సీ. పరిమాణం: 55 నెంబర్లు.

(2) టెండరు నెం. 30235617, తేదీ: 11.08.2023

పని పేరు: డిజైన్, తయారీ, సప్లయి & ఎరక్షన్ 5 (అయిదు) టన్ను కెపాసిటి డీజిల్ హైడ్రాలిక్ రైల్ క్రేను, మరియు దానిని రైల్వే సప్లయి చేసిన బ్రాడ్ గేజ్ వ్యాగన్ పైన మౌంటెడ్, టెస్టింగ్ మరియు కమీషనింగ్ రైల్వే వ్యాగనుపైన క్రేను మౌంటింగ్ ఫరమ్స్ ఆవరణకు దగ్గరలోని తగిన రైల్వే యార్డు వద్ద చేయవలెను. క్రేను మరియు మౌంటింగ్ ఏర్పాటు యొక్క వివరణాత్మక స్పెసిఫికేషన్ అనుబంధం-A నందు జత చేయబడినది. తనిఖీ చేయువారు: TPI ఏజన్సీ. పరిమాణం: 1 నెంబరు.

(3) టెండరు నెం. 30235620, తేదీ: 11.08.2023

పని పేరు: ఎలక్ట్రిక్ పాయింట్ ఆపరేటింగ్ మిషన్ 143 MM నాన్-ట్రైలబుల్ 110V DC పైన ఆపరేటనకు పూర్తిగా లాక్, డిటెక్టర్, పాయింట్ జంక్షన్ బాక్సుతోపాటు టెలిస్కోపిక్ పైపు మరియు ప్లయిడ్స్ లోక్ కొరకు మరియు డిటెక్టర్ - రోటరి లాకింగ్ యూనివర్సల్ టైపు స్పెసిఫికేషన్ నెం. IRS/S/24/2002తో తాజా సవరింపు డ్రాయింగ్ నెం. RDSO/S-10800 మరియు IRS:S-37/82 AMDT.3తో డ్రాయింగ్ నెం. RDSO/S-10910 మోటారు కొరకు తోపాటుగా స్టాండర్డ్ టూల్ కిట్ సెట్ ప్రతి 4 పాయింట్ మిషన్స్ కొరకు & PBT (6-WAY) టెర్మినల్స్ జంక్షన్ బాక్సు కొరకు. తనిఖీ చేయువారు: RDSO అన్ని అయిటంలు PBT 6 WAY టెర్మినల్స్ మినహాయించి దీనిని మాత్రం రైల్వే ప్రతినిధులు తనిఖీ చేస్తారు. సూచన: టూల్ కిటీను తగిన టూల్ బాక్సు నందు సప్లయి చేయాలి. తనిఖీ చేయువారు: TPI ఏజన్సీ పరిమాణం: 54 నెంబర్లు.

సూచన: (టెండరు నెం. 1 & 3) మెటీరియల్స్‌ను 60 రోజులు లోగా మరియు (టెండరు నెం. 2) మెటీరియల్ 90 రోజులు లోగా సప్లయి చెయాలి.

టెండరు తెరుచు తేదీ & సమయం: (అన్ని టెండర్లు కొరకు) 20.09.2023న 1500 గంటలు.

టెండరు పూర్తి వివరాలు లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్/ వాల్తేరు

PR-472/O/23-24


## వైద్యుడితో ప్రేమ.. పిల్లలు పుట్టరన్న నిరాశే': చిన్నారులపై నర్సు ఘాతుకం

ఇంగ్లాండ్ ఆసుపత్రిలో నవజాత శిశువులను కంటికి రెప్పలా సంరక్షించాల్సిన నర్సు ఉన్మాదిలా మారి పసికందుల ఉసురు తీసిన ఘటన ప్రతి ఒక్కరి హృదయాలను కలిచివేస్తోంది. ఈ అమానవీయ ఘటనలో 33 ఏళ్ల నర్సు లూసీ లెట్బీ దోషిగా తేలిన విషయం తెలిసిందే. ఆమె చంపేసిన చిన్నారుల్లో ఒక రోజు వయసున్న పసికందు కూడా ఉంది. అయితే, లోకం చూడని పసిపిల్లలను చంపేందుకు ఆమెకు మనసెలా వచ్చిందో..? ఈ దారుణానికి ఆమె ఎందుకు పాల్పడిందో..?అనే అంశంపై స్పష్టత లేదు.

ఈ కేసుపై మాంచెస్టర్ క్రౌన్ కోర్టులో 10 నెలలపాటు విచారణ జరిగింది. ఈ సందర్భంగా లూసీ ఈ దుర్మార్గానికి ఒడిగట్టడానికి వెనుక ఉన్న ఉద్దేశాలను దర్యాప్తు ఏజెన్సీ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. థ్రిల్, ప్రేమ, నిరాశలో కూరుకుపోవడం, గుర్తింపు కోరుకోవడం, బాధలో ఉండటం వంటి కారణాలతోనే ఆమె ఇంతకి తెగించి ఉండొచ్చని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు యూకే మీడియా వర్గాలు వెల్లడించాయి.

వార్డులో పిల్లలకు హాని చేసి ఆ తర్వాత వారి ఆరోగ్య పరిస్థితి విషమిస్తోందని లూసీనే మిగతా వారిని అలర్ట్ చేసేదట. "ఆ తర్వాత ఏం జరుగుతుందో తనకు తెలుసు. పరిస్థితులను కంట్రోల్ చేసేది. అవన్నీ చూసి ఆమె ఎంజాయ్ చేసేది" అని దర్యాప్తు అధికారులు కోర్టుకు నివేదించారు.

2016 జూన్‌లో లూసీ ఓసారి.. "ఈ చిన్నారి ఇక్కడి నుంచి సజీవంగా బయటకు వెళ్తాడని మీరు అనుకుంటున్నారా?" అని వైద్యులతో చెప్పిందట. ఇది జరిగిన క్షణాలకే ఆ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడిన లూసీ.. ఆ చిన్నారుల తల్లిదండ్రులు పడే వేదన నుంచి థ్రిల్ పొందేందుకు ప్రయత్నించిందని దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు.

కౌంటెస్ ఆఫ్ చెస్టర్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఓ వైద్యుడు.. లూసీతో రహస్యంగా వివాహేతర సంబంధం సాగిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. నవజాత శిశువుల వార్డులో పిల్లల ఆరోగ్యం క్షీణించినప్పుడు వారికి చికిత్స అందించే వైద్యుల్లో ఇతడు కూడా ఉన్నాడు. అలా వచ్చినప్పుడు లూసీతో ఏర్పడిన పరిచయం బంధానికి దారితీసింది. ఆ డాక్టర్ దృష్టిలో పడేందుకే ఆమె పిల్లలకు హాని కలిగించిందనే అనుమానాలు కూడా ఉన్నాయి. వీరిద్దరూ తరచూ ప్రేమ సందేశాలు పంపించుకునేవారు. 2016 జులైలో లూసీని విధుల నుంచి తొలగించిన తర్వాత కూడా వీరిద్దరూ లండన్ ట్రిప్‌కు వెళ్లినట్లు తెలిసింది.

**పిల్లలు పుట్టరన్న నిరాశలో..**

ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సమయంలో లూసీ ఇంట్లో కొన్ని కాగితాలను పోలీసులు గుర్తించారు. అందులో.. 'నేను చెడ్డదాన్ని. నేనే ఇలా చేశాను. వారిని ఉద్దేశపూర్వకంగా చంపాను. ఎందుకంటే నేను వారిని చూసుకునేంత మంచిదాన్ని కాదు' అని రాసి ఉంది. "నాకు ఎప్పటికీ పెళ్లి కాదు. పిల్లలు పుట్టరు. కుటుంబాన్ని కలిగి ఉంటే వచ్చే భావన కూడా నాకు తెలియదు" అని మరో నోట్‌లో ఉంది. ఇవన్నీ చూస్తుంటే నిరాశ, మానసిక వేదనతోనే లూసీ ఈ దారుణాలకు పాల్పడి ఉంటుందని దర్యాప్తు అధికారులు అనుమానించారు.

ఇక విచారణ సందర్భంగా లూసీ మాట్లాడుతూ.. "వైద్య సహాయం అంతగా అవసరం లేదని శిశువుల పర్యవేక్షణ విధుల్లో ఉన్నప్పుడు నాకు ఆ పని ఎక్కువగా ఉత్తేజాన్ని ఇవ్వలేకపోయింది. చాలా బోర్‌గా ఫీలయ్యా" అని అంగీకరించినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి.

అయితే, లూసీ హత్యల వెనుక కారణాలను రుజువు చేసేందుకు సరిపడా సాక్ష్యాధారాలు లేనప్పటికీ.. ఆమే హత్య చేసిందని మాత్రం నిరూపితమైంది. దీంతో ఈ వరుస హత్యల కేసులో కోర్టు ఆమెను దోషిగా నిర్ధారించింది. వచ్చే సోమవారం ఆమెకు శిక్ష ఖరారు చేయనుంది.

## 41 డివిజన్ లో శానిటరీ పనులను పరీక్షించిన గోడి వెంకట్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** 41 డివిజన్ లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే శ్రీ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి గారు ఆదేశాలు మేరకు వైకాపా నాయకులు గోడి వెంకట్ ప్రతి రోజూ పలు వీధుల్లో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడం జరుగుతోంది. డివిజన్ లో శానిటేషన్ సర్కిల్ 12 పరిధిలో 41 డివిజన్ లో శానిటరీ ఇన్స్పెక్టర్ వర్మ గారు పర్యవేక్షణలో ప్రతి రోజూ డివిజన్ లో గ్యాంగ్ వర్క్ గా పెట్టడం జరుగుతుంది .

ఈరోజు యిమ్మిడి వారి వీధి, చావాలి వారి వీధి లో

మురికి కాలువలు శుభ్రం చేయడం ,రోడ్లు శుభ్రం చేయడం జరుగుతుంది. ఈరోజు గోడివెంకట్ పరిశీలించడం జరిగింది.

అలాగే డివిజన్ లో అన్ని వీధుల్లో ప్రతి రోజూ శుభ్రం చేయాలి అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మేస్త్రి నళిని , స్థానికులు పాల్గొన్నారు.

## వాషింగ్టన్ రాష్ట్రం వైపు దూసుకొస్తున్న కార్చిచ్చు



వాషింగ్టన్: ఉత్తర అమెరికా దేశాలను కార్చిచ్చు వణికిస్తోంది. బలమైన గాలుల కారణంగా వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే హవాయి ద్వీపంలో బీభత్సం సృష్టించిన ఈ కార్చిచ్చు.. ఇప్పుడు అమెరికాలోని వాషింగ్టన్ రాష్ట్రం వైపు దూసుకొస్తోంది. దీంతో వెంటనే ఖాళీ చేయాలని పలు ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

వాషింగ్టలోని స్పోకాన్ కౌంటీ సమీపంలో మొదలైన ఈ కార్చిచ్చు కొన్ని గంటల వ్యవధిలోనే 500 నుంచి 3 వేల ఎకరాలకు విస్తరించింది. బలమైన గాలులే అందుకు కారణమయ్యాయని వాషింగ్టన్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ నేచురల్ రిసోర్సెస్ వెల్లడించింది. దీనివల్ల ఇప్పటికే కొన్ని ఇళ్లు కాలిపోయి ఆస్తినష్టం కూడా సంభవించినట్లు తెలిపింది. దాంతో కౌంటీలోని మెడికల్ లేక్ పట్టణ ప్రజలకు లెవెల్ 3 అలర్ట్ జారీ అయింది. వెంటనే ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని దీని అర్థం.

ఈ కార్చిచ్చుదూసుకొస్తుండటంతో మెడికల్ లేక్‌లోని ఓ ఆసుపత్రిలో వైద్యులు, రోగులను తరలించేందుకు ప్రభుత్వం నేషనల్ గార్డ్ ట్రూప్స్‌ను రంగంలోకి దింపింది. ఫోర్ లేక్స్ పట్టణానికి కూడా లెవెల్ 3 ఆదేశాలు జారీ అయ్యాయి. అలాగే స్పోకాన్ కౌంటీలోని 13 వేలమంది ప్రజలున్న చెనెయ్ నగరానికి లెవెల్ 2 అలర్ట్ ఇచ్చారు. సురక్షిత ప్రాంతానికి తరలి వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని దీనర్థం. భారీగా నమోదైన ఉష్ణోగ్రతలు, వర్షాభావ పరిస్థితులు, బలమైన గాలులు అగ్నికీలల వ్యాప్తికి కారణమవుతాయని జాతీయ వాతావరణ విభాగం తెలిపింది.

**ఘోస్ట్ టౌన్‌గా మారిన ఎల్లో నైఫ్..**

కెనడాలో అత్యంత వేగంగా వ్యాపిస్తున్న కార్చిచ్చులు వేలాది మంది ఇతర ప్రాంతాలకు తరలిపోయేట్లు చేస్తున్నాయి. ఈ దేశంలోని నార్త్‌వెస్ట్ టెరిటరీస్‌లో 200పైగా కార్చిచ్చులు రాజుకున్నాయి. నార్త్ వెస్ట్ టెరిటరీస్ రాజధాని ఎల్లోనైఫ్‌లోని 20 వేల మంది ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. దాంతో ఆ ప్రాంతం ఘోస్ట్ టౌన్‌గా మారిపోయింది. శుక్రవారం సాయంత్రం నాటికి 48 గంటల్లో 19 వేల మంది నగరాన్ని ఖాళీ చేశారు. కొంతమంది సొంత వాహనాల్లో వెళ్లిపోగా.. ఇంకొందరిని ఎమర్జెన్సీ విమానాల్లో తరలించారు.

## డైట్ లో 14 వ స్నాతకోత్సవ వేడుకలు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో 14 వ స్నాతకోత్సవ వేడుకలు ఘనం గా జరిగినవి . 2019 - 2023 బ్యాచ్ బి టెక్ విద్యార్థులు తమ నాలుగు సంవత్సరములు ఇంజనీరింగ్ పూర్తి చేసుకొని బి టెక్ పట్టా పొందినారు . ఈ స్నాతకోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా విచ్చేసిన జె యెన్ టి యు జి వి (విజయనగరం ) ఉప కులపతి ప్రొఫెసర్ డాక్టర్ కె .వెంకట సుబ్బయ్య . మరొక విశిష్ట అతిథిగా సుంకర చిన్న అప్పల నాయుడు గారు ,ఫౌండర్ మరియు సి ఈ ఓ స్కి మాక్స్ టెక్ ,.హాజరు అయినారు . ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ . వైకుంఠ రావు మాట్లాడుతూ కళాశాల సాధించిన ప్రగతి ,నేక్ ఏ గ్రేడ్ మరియూ యెన్ ఐ ఆర్ ఎఫ్ అల్ ఇండియాలో ర్యాంకింగ్ సాధించిందని చెప్పారు .తదుపరివిశిష్ట అతిధి మాట్లాడుతూ డిగ్రీ పట్టా సాధిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు . ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేయడం ప్రతి విద్యార్థి బాధ్యత అని తెలిపారు.విద్యార్థు అందరు మంచి ఉద్యోగాలు సంపాదించాలని అలాగే ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని అన్నారు .ప్రొఫెసర్ డాక్టర్ కె .వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ ఈ పోటీ ప్రపంచములో ముందుకు సాగాలని నైపుణ్యత పెంపొందించుకోవాలని సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలని చెప్పారు .అనంరతరము కళాశాల బెస్ట్ అవుట్ గోయింగ్ సాధించిన నాగం విద్యాశ్రీ ,ఈ సి ఈ బ్రాంచ్ ,250 గ్రాముల వెండి పతకం అందజేశారు . వివిధ బ్రాంచ్ టాపర్ గా నిలిచిన విద్యార్థులకు 50 గ్రాముల వెండి పతకం అందజేశారు .చివరగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాలతో పాటు పై చదువులు చదవాలని కోరారు .ఈ కార్యక్రమములో వివిధ విభాగాధిపతులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ కారణం వల్లే పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్తున్నాయి: గుడివాడ అమర్ నాథ్



ఏపీ నుంచి పరిశ్రమలు వెళ్లి పోతున్నాయంటూ విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఏపీ పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్ నాథ్ విమర్శించారు. రాష్ట్రం నుంచి ఒక్క పరిశ్రమ కూడా వెళ్లడం లేదని, వ్యాపార విస్తరణలో భాగంగానే ఇతర రాష్ట్రాలకు వెళుతున్నాయని చెప్పారు. రాష్ట్రానికి ఉన్న 974 కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రతి 40 కిలోమీటర్లకు ఫిషింగ్ హార్బర్ కానీ, పోర్టు కానీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. గతంలో రాష్ట్రంలో 4 పోర్టులు ఉండేవని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 హార్బర్ల నిర్మాణాన్ని చేస్తున్నట్లు తెలిపారు. రూ. 3,500 కోట్లతో ఫిషింగ్ హార్బర్లను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు.

## సమాజంలో సఫాయి కార్మికులు గౌరవంగా జీవించాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎంఎస్ యాక్ట్ 2013 అమలు చేయాలని, సఫాయి కర్మచారుల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులను అధ్యయనం చేసి వారు సమాజంలో గౌరవంగా జీవించే అవకాశం కల్పించాలని కమిషన్ గౌరవ సభ్యులు స్టేట్ -సెక్రటరీ డాక్టర్ పీపీ వావా అన్నారు. కమిషన్ గౌరవ సభ్యులు శనివారం విశాఖలో పర్యటించారు. అనంతరం జీవీఎంసీ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధునిక సాంకేతిక పరిజ్ఞానం మాన్యువల్ స్కావెంజింగ్ ను అంతం చేయగలదని తెలిపారు. అంతే కాకుండా మురుగునీటి కార్మికుల ప్రాణాలను కాపాడుతుందన్నారు.

ఎంఎస్ యాక్ట్ 2013 లో ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో కమిషన్ గట్టి ప్రయత్నం చేస్తోందని తెలిపారు. రాష్ట్రాలు, మున్సిపాలిటీలు, ఓడరేవుల అధికారులు, వివిధ సంఘాలు, జిల్లా అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు.

పునరావాస చట్టం 2013 డిసెంబర్ 6 నుంచి అమల్లోకి తేవడంతో మనుషులంతా ఒక్కటే అనే భావన పెరిగిందని, మాన్యువల్ స్కావెంజర్ల పునరావాసం మరియు ప్రత్యామ్నాయాన్ని కూడా చట్టం అందిస్తుందని అన్నారు. నిర్ణీత గడువులోగా వారికి ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా వారికీ విద్య వైద్య ఆరోగ్య రంగాలలో సహకారం అందించాలని తెలిపారు. పారిశుధ్య కార్మికులకు పునరావాసం కల్పించడమే కాకుండా గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు ప్రత్యామ్నాయ వృత్తుల్లో మాన్యువల్ స్కావెంజర్స్ కు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇప్పటికి ఇంకా మురుగు కాలువలను మాన్యువల్ గా శుభ్రపరచడంలో పనిచేసే కార్మికుల ఆరోగ్యం మరియు భద్రత, ఈ ఎస్ ఐ , పి ఎఫ్ లాంటివి అమలు చేస్తున్నట్లు తెలిపారు. అత్యంత ప్రమాదకరమైన మురుగు కాలువల మరియు సెప్టిక్ ట్యాంకులను మాన్యువల్ క్లీనింగ్ ను నిలిపివేసి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం మరియు దానికి సంబంధించిన విషయాలపై అవగాహనా కల్పించాలని సూచించారు. ఈ విధంగా చర్యలు చేపడుతున్న జిల్లా యంత్రాగాన్ని అయన ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున, జీవీఎంసీ కమీషనర్ సాయి కాంత్ వర్మ, డిసిపి విద్యాసాగర్ నాయుడు మరియు జిల్లా అధికారులు, కార్మిక సంఘాలు, పారిశుధ్య కార్మికులు. పాల్గొన్నారు.


**విశాఖ సమాచారమ్**

**ప్రతులకు, ప్రకటనలకు**

**సెల్: 9393949345**

**8247526179**


## మణుగూరులో స్వల్ప భూప్రకంపనలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. మణుగూరులో శనివారం సాయంత్రం దాదాపు రెండు సెకన్ల పాటు భూమి కంపించింది. ఒక్కసారిగా భూమి కంపించడంతో ఏం జరిగిందో తెలియక ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

## పట్టణ జనసేన పార్టీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** యలమంచిలి పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డులో జనసేన పార్టీ కార్యాలయ నిర్మాణానికి రాష్ట్ర అధికార ప్రతినిధి, యలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ శనివారం ఉదయం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ను రాష్ట్ర ముఖ్యమంత్రిగా చూడాలన్న ఆశయంతోనే నియోజకవర్గములో ప్రతీ మండలంలోగల ప్రజలకు,కార్యకర్తలకు అందుబాటులో జనసేన నాయకులు ఉండేందుకు పార్టీ కార్యాలయ నిర్మాణం చేపడుతున్నామన్నారు.నూతనంగా మరింత మందిని పార్టీలోకు ఆహ్వానించే విధంగా కార్యాచరణ రూపొందించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, జనసైనికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు , పార్టీ సీనియర్ నాయకులు కొశారు నరేశ్, రూరల్ పార్టీ అధ్యక్షులు లాలం సోము నాయుడు, జనపరెడ్డి శ్రీనివాసు, రాంబిల్లి పార్టీ అధ్యక్షులు పప్పల నూకన్నదొర,నాయకులు లోవరాజు, చిట్టి బాబు, భాస్కర్, బుల్లి బాబు, సతీష్ వీర మహిళ సుందరపు సత్యవతి, జనసైనికులు పాల్గొన్నారు.

# తక్కువ సమయంలో జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరగడం ఎలాగ!



అందమైన నల్లటి జుట్టు, ప్రతి అమ్మాయికి కల. ఆడవాళ్లందరి బలహీనత జుట్టు! చాలా మంది పొడవాటి జుట్టును ఇష్టపడతారు. కానీ సమయాభావం వల్ల వెంట్రుకలను సంరక్షించుకోవడం జరగకపోవడంతో ఒత్తైన పొడవాటి జుట్టు కల కలగానే మిగిలిపోయింది. పొడవాటి జుట్టుకు అదనపు జాగ్రత్త అవసరం. కొన్ని హోం రెమెడీస్‌ని అనుసరించడం ద్వారా మీరు మీ జుట్టును ఏ సమయంలోనైనా పొడవుగా పెంచుకోవచ్చు. ఎలాంటి నియమాలు పాటించాలో చూడండి.

**1) జుట్టు పెరుగుదలకు స్కాల్ప్ మసాజ్:** జుట్టు పెరగడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి ఖరీదైన ఉత్పత్తులను ఉపయోగించాలని చాలా మంది అనుకుంటారు. ఇది చాలా తప్పు ఆలోచన! మార్కెట్‌లోని ఖరీదైన ఉత్పత్తులు జుట్టును బాగా ఉంచడానికి లేదా పెరగడానికి పని చేయవు! అలా కాకుండా జుట్టు పెరగాలంటే కొన్ని పద్ధతులను తెలుసుకోవాలి. చెట్టు పెరగడానికి మంచి నేల అవసరం అయినట్లే, జుట్టు ఆరోగ్యంగా ఉండకపోతే జుట్టు పెరగదు. కాబట్టి శిరోజాలు ఆరోగ్యంగా ఉండాలంటే మసాజ్ చేయడం చాలా ముఖ్యం. జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి సులభమైన మార్గం స్కాల్ప్ మసాజ్. ఇది మీ తలకు రక్త ప్రసరణను పెంచుతుంది, జుట్టు మూలాలను బలపరుస్తుంది. మీరు ఆయిల్ మసాజ్ చేయవచ్చు. నూనె జుట్టు పెరుగుదలకు కూడా సహాయపడుతుంది.

**2) గుడ్డుతో హెయిర్ మాస్క్:** గుడ్లలో లెసిథిన్ మరియు ప్రొటీన్లు ఉంటాయి, ఇవి జుట్టును బలపరుస్తాయి, పోషణను అందిస్తాయి మరియు దెబ్బతిన్న జుట్టును బాగు చేస్తాయి. జుట్టు బలంగా లేకుంటే ఎప్పటికీ పెరగదు. కాబట్టి జుట్టు ఆరోగ్యంగా ఉండటానికి గుడ్డు మాస్క్ గ్రేట్ గా పని చేస్తుంది.

రెండు గుడ్లు తీసుకుని వాటిని రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్ కలపాలి. మిశ్రమానికి అర కప్పు నీరు కలపండి. పొడి జుట్టు మీద మాస్క్ ను అప్లై చేయాలి మరియు 30 నిమిషాలు వదిలివేయండి. తర్వాత మంచి షాంపూతో కడగాలి, అయితే కండీషనర్ వర్తించండి.

**3) మీ జుట్టును చల్లటి నీటితో కడగాలి:** వేడి నీళ్ల వల్ల జుట్టు పొడిబారేలా చేస్తుంది. కాబట్టి మీ జుట్టును ఎల్లప్పుడూ చల్లటి నీటితో కడగాలి. ఇది జుట్టును కూడా స్ట్రెయిట్ చేస్తుంది.

**4) ఆముదం:** జుట్టు పెరుగుదలకు ఆముదం మిశ్రమం. ఆముదం నూనెలో యాంటీ ఫంగల్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి, ఇది జుట్టు రాలడానికి ప్రధాన కారణమైన స్కాల్ప్ ఇన్ఫెక్షన్‌ను నివారిస్తుంది. ఆముదం నూనెలో ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ ఇ, ప్రొటీన్లు మరియు జుట్టును తేమగా ఉంచే ఇతర పదార్థాలు ఉన్నాయి. ఆముదం నూనెను జుట్టు మూలాలపై మసాజ్ చేయడం వల్ల జుట్టు సులభంగా పెరుగుతుంది.

**5) జుట్టుకు ఎక్కువ వేడిని కలిగించకండి:** మనం జుట్టును ఆరబెట్టడానికి లేదా స్టైల్ చేయడానికి హెయిర్ డ్రైయర్‌లు, స్ట్రెయిట్‌నర్‌లు, రంగులను ఉపయోగిస్తాము. ఈ ఎలక్ట్రానిక్‌లను ఉపయోగించడం వల్ల జుట్టు తీవ్రంగా దెబ్బతింటుంది, జుట్టు పెరుగుదల తగ్గుతుంది.

**6) షాంపూ ఎక్కువ వద్దు:** మీరు ఎక్కువగా షాంపూ చేస్తే, మీ జుట్టు పొడిగా మరియు విరిగిపోతుంది. జుట్టు యొక్క సహజ తేమ పోతుంది. జుట్టులో పోషకాలు తగ్గిపోతే జుట్టు పెరగదు.

**7) ధూమపానానికి దూరంగా ఉండండి:** ధూమపానం ఆరోగ్యానికే కాదు జుట్టుకు కూడా హానికరం. ధూమపానం వల్ల శరీరంలో ఉత్పత్తి అయ్యే టాక్సిన్స్ జుట్టు పెరుగుదలను నిరోధిస్తాయి.

**8) ఒత్తిడి లేకుండా ఉండండి :** అధిక ఒత్తిడి వల్ల జుట్టు రాలిపోతుంది. కాబట్టి జుట్టు పెరగడానికి ఒత్తిడి లేకుండా ఉండటానికి ప్రయత్నించండి.

**9) చిక్కుపడనివ్వకండి:** జుట్టు చిక్కులు చాలా సాధారణమైనవి. కానీ ఈ చిక్కు జుట్టును డ్యామేజ్ చేస్తుంది. చిక్కు లేకుండా జుట్టును ఎప్పటికప్పుడు దువ్వండి, అది జుట్టు యొక్క మూలాలను వదులుతుంది, జుట్టు రాలడం కూడా సంభవించవచ్చు.కాబట్టి, ఎప్పటికప్పుడు చిక్కు విడిపించండి. అలాగే మీ జుట్టును ఆరబెట్టడానికి మృదువైన టవల్ ఉపయోగించండి.

**సరైన ఆహారం తీసుకోండి.** పొడవాటి, బలమైన జుట్టు కలిగి ఉండటం అనేది మీరు మీ జుట్టుపై ఉంచే ఉత్పత్తులపై మాత్రమే ఆధారపడి ఉండదుబీ ఇది మీరు మీ శరీరంలో ఉంచిన వాటిపై కూడా ఆధారపడి ఉంటుంది. "జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, మీరు లోపలి నుండి జుట్టును 'ఫీడ్' చేయాలి" .అందుకు మంచి పౌష్టికాహారం తీసుకోవాలి

**సిల్క్ పిల్లోకేస్ మీద పడుకోండి.** రాత్రిపూట మెరుగైన జుట్టును పొందడం సాధ్యమవుతుంది - మీకు కావలసిందల్లా మీ పిల్లోకేస్‌ని మార్చడం మరియు పట్టు యొక్క జుట్టు-ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందడం. "వెంట్రుకలపై పట్టు తేలికగా ఉంటుంది - చిక్కులు మరియు విరిగిపోకుండా ఇది సహాయపడుతుంది".

# దానిమ్మ తొక్కలను ఎండబెట్టి ఉపయోగిస్తే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు



దానిమ్మ తొక్కలు తీసాక చాలామంది వాటిని పడేస్తుంటారు. అయితే అవి ఆయుర్వేద వైద్యంలో వివిధ ఆరోగ్య-సౌందర్య ప్రయోజనాల కోసం క్రమం తప్పకుండా ఉపయోగించబడుతున్నాయి. దానిమ్మ తొక్కలుతో కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము. దానిమ్మ రసం కంటే దానిమ్మ తొక్కలులో 50 శాతం ఎక్కువ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. దానిమ్మ తొక్కలను తీసి 2 లేదా 3 రోజులు నేరుగా సూర్యకాంతి ఉన్న కిటికీ దగ్గర ఉంచండి.

ఎండిన దానిమ్మ తొక్కలను బ్లెండర్ లేదా ఫుడ్ ప్రాసెసర్‌లో వేసి మెత్తగా మెత్తగా రుబ్బుకోవాలి. ఈ దానిమ్మ పొడిని గది ఉష్ణోగ్రత వద్ద గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేసుకోవాలి. ఈ దానిమ్మ పొడి కొన్ని చర్మ పరిస్థితులకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది.

దానిమ్మ తొక్కలు గుండె జబ్బులు-మధుమేహం వంటి దీర్ఘకాలిక సమస్యలను అడ్డుకుంటాయి.

దానిమ్మ తొక్కల చూర్ణంతో మెదడు పనితీరును మెరుగుపరచవచ్చు. దానిమ్మ తొక్కలలో పునికాలాగిన్ అనే పాలీఫెనాల్ అధిక మొత్తంలో ఉంటుంది, ఇది క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంది. దంత ఆరోగ్యాన్ని, గొంతు నొప్పిని తగ్గించడానికి, రుమటాయిడ్ ఆర్థరైటిస్ చికిత్సకు దానిమ్మ తొక్కలు సహాయపడుతాయి.

# అత్తిపండ్లను తింటే కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయా..?



అత్తిపండ్లు ఆరోగ్యానికి మంచివే. కానీ అతి సర్వత్రా వర్జయేత్ అన్నట్లుగా అత్తిపండ్లను ఎక్కువగా తీసుకోవడం ఏ మాత్రం మంచిది కాదు. వీటిని అతిగా తీసుకోవడం వల్ల కిడ్నీలో రాళు ఏర్పడతాయని నిపుణులు అంటున్నారు. వీటిని తినడం వల్ల శరీరంలో ఆక్సలేట్ పరిమాణం పెరుగుతుంది. ఫలితంగా కిడ్నీలో రాళ్లు ఏర్పడే అవకాశం పెరుగుతుంది.

అలాగే అత్తిపండ్లను అధికంగా తీసుకోవడం వల్ల మైగ్రేన్ సమస్య ఎదురవుతుంది. ఎండిన అత్తి పండ్లలో సల్ఫేట్ పరిమాణం ఎక్కువగా ఉంటుంది. ఇలా సల్ఫైడ్ అధికంగా ఉండే ఆహారాలను ఎక్కువగా తినడం మైగ్రేన్ కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

ఈ అత్తిపండ్లను అతిగా తింటే కడుపు నొప్పి సమస్య కూడా రావచ్చు. ఎక్కువ మొత్తంలో అత్తిపండ్లను తింటే జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం పడి, కడుపునొప్పి వస్తుంది. ఈ క్రమంలోనే మీకు అజీర్తి, మలబద్ధకం, గ్యాస్ సమస్యలు కూడా ఎదురవుతాయి.

అత్తి పండ్లను ఎక్కువగా తినడం దంతాలకు కూడా హానికరం. ఈ క్రమంలో మీ దంతాలు పుచ్చిపోతాయి. అత్తిపండ్లలో అధికంగా ఉండే చక్కెర పంటి నొప్పి, దంతక్షయం వంటి సమస్యలను దారితీస్తుంది.

అత్తిపండ్లు మధుమేహంతో బాధపడేవారి ఆరోగ్యానికి మంచివే. కానీ పరిమితి దాటి తింటే రక్తంలో షుగర్ లెవెల్స్‌ని పెంచుతాయి. ఈ కారణంగా అత్తిపండ్లను పరిమితిగా తీసుకోవడమే ఆరోగ్యానికి ఎంతో మంచింది.

# మీరు ఒత్తిడితో పోరాడుతున్నారా..?



మీరు ముఖ్యమైన పనులు, పనికి ప్రాధాన్యత ఇవ్వాలనేది నిజమే అయినప్పటికీ, మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడపడం కూడా అంతే ముఖ్యం. సరైన షెడ్యూల్‌ను రూపొందించుకోవడం కూడా సాధ్యమవుతుంది. కానీ ఆచరణాత్మకంగా ఉండటం ముఖ్యం. మీరు చాలా ముఖ్యమైనవిగా భావించే పనులకు రోజులో ఎక్కువ సమయం ఇవ్వండి. ఇంట్లో గడుపుతూ ఆఫీసు పనులు చెడిపోతాయనే ఆలోచనలో కూరుకుపోకండి..

జీవితంలో ఆరోగ్యం కంటే పనికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం . విజయం సాధించడానికి, మనం నిరంతరం ఒత్తిడి సంకెళ్లలో కొట్టుమిట్టాడుతున్నాము. పని నుంచి ఒత్తిడి తగ్గించడం మీ శరీరానికి, మనస్సుకు మంచిది. పని చేసే వ్యక్తి తన వ్యక్తిగత జీవితంలోని డిమాండ్లకు సమాన ప్రాధాన్యత ఇస్తాడు. వర్క్ ప్లేస్ లో బాధ్యతలు పెరగడం, ఎక్కువ గంటలు పని చేయడం, ఇంట్లో బాధ్యతలను ఎదుర్కోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. మీరు ముఖ్యమైన పనులు, పనికి ప్రాధాన్యత ఇవ్వాలనేది నిజమే అయినప్పటికీ, మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడపడం కూడా అంతే ముఖ్యం. సరైన షెడ్యూల్‌ను రూపొందించుకోవడం కూడా సాధ్యమవుతుంది. కానీ ఆచరణాత్మకంగా ఉండటం ముఖ్యం. మీరు చాలా ముఖ్యమైనవిగా భావించే పనులకు రోజులో ఎక్కువ సమయం ఇవ్వండి. ఇంట్లో గడుపుతూ ఆఫీసు పనులు చెడిపోతాయనే ఆలోచనలో కూరుకుపోకండి.

మీరు ఎంచుకున్న కెరీర్‌లో ఎలాంటి అడ్డంకులు ఉండకూడదు. మీరు చేస్తున్న పనితో మీరు సంతృప్తి చెందకపోతే మీరు ఒత్తిడిలో ఉన్నారని అర్థం. మీరు మీ ఉద్యోగంలోని ప్రతి అంశాన్ని ప్రేమించాల్సిన అవసరం లేదు. అయితే పని పట్ల ఆసక్తి ఉండాలి. మీరు ప్రతిరోజూ ఉదయం మంచం మీద నుండి లేచినప్పుడు, మీ పని గురించి సానుకూలంగా ఆలోచించండి. మీరు అలసిపోయి, మీకు నచ్చిన పనులు చేయడం కష్టంగా అనిపిస్తే ఏదో తప్పు జరిగిందని అర్థం. నచ్చని వాతావరణంలో పనిచేయడం చాలా కష్టం. మీరు మీ ఉద్యోగానికి భయపడితే, ఇప్పుడు మీకు నచ్చిన ఉద్యోగం కోసం వెతకడం ప్రారంభించండి.

ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వండి. మానసిక ఆరోగ్యం, భావోద్వేగ ఆరోగ్యం, శారీరక దృఢత్వం అంటే మొత్తం ఆరోగ్యానికి శ్రద్ధ వహించండి. మీరు డిప్రెషన్‌లో ఉండి పనిని కొనసాగించడం మంచి పరిణామం కాదు. తీవ్రమైన వెన్నునొప్పి ఉన్నప్పటికీ మీరు పని చేస్తుంటే, త్వరలో మీరు ఆరోగ్య కారణాల వల్ల పనిని వదిలివేయవలసి ఉంటుంది. మీరు ఏదైనా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతుంటే బాగా చికిత్స పొందండి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి.

ఎప్పటికప్పుడు బయటి ప్రపంచం నుంచి డిస్‌కనెక్ట్ చేయడం వల్ల వారం ఒత్తిడి నుంచి కోలుకోవచ్చు. ఇది ఇతర ఆలోచనలతో ముందుకు రావడానికి మాకు అవకాశం ఇస్తుంది. పని ఇమెయిల్‌ను తనిఖీ చేయడానికి బదులుగా ధ్యానం చేయడానికి కొన్ని క్షణాలను అన్‌ప్లగ్ చేయడం ఉత్తమం. మీరు పని కోసం ప్రయాణాలు చేస్తుంటే కొన్ని మంచి పుస్తకాలు చదవండి. ఇది పని ఒత్తిడిని తగ్గిస్తుంది. విరామం తీసుకోండి. కొన్నిసార్లు అన్‌ప్లగ్ చేయడం అంటే సెలవు తీసుకోవడం. ఈ సమయంలో ఆఫీసు పనిని పూర్తిగా ఆపివేయండి. సెలవుల్లో ప్రయాణం మిమ్మల్ని శారీరకంగా, మానసికంగా రిఫ్రెష్ చేస్తుంది. ఈ సమయంలో ఆఫీస్ మెయిల్, ఆఫీస్ వాట్సాప్ గ్రూపులను చెక్ చేయడం, రిప్లై ఇవ్వడం మానేయండి. దీంతో మళ్లీ పనిలోకి వచ్చాక రెట్టింపు ఉత్సాహంతో, శక్తితో పని చేయగలుగుతారు.

# స్త్రీలు ఎండుద్రాక్ష తింటే ఏమవుతుంది?



ఎండు ద్రాక్ష. ఇవి కొంతవరకు తీపి రుచి ఉన్నప్పటికీ తక్కువ కొవ్వు ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉంటాయి. దాదాపు కొవ్వు రహితంగా ఉంటాయి. ఎండు ద్రాక్ష ఇతర ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకుందాము. ఎండు ద్రాక్షలో ఒలెనిక్ అయాసిడ్ ఉన్నందున దంతాలలో ఉన్న బ్యాక్టీరియాను పెరగనివ్వకుండా పళ్ళను రక్షిస్తుంది. ఎండుద్రాక్షలో ఫైబర్ పుష్కలంగా ఉన్నందున విరేచనం సాఫీగా జరుగుతుంది. స్త్రీలు ఎండుద్రాక్ష తీసుకోవడం వలన ఐరన్, విటమిన్ బి కాంప్లెక్స్ అందుతాయి. దీని వలన బ్లడ్ కౌంట్ త్వరగా పెరిగే అవకాశం ఉంది.

ఎండుద్రాక్షలో ఉండే పోలిఫినోలిక్ యాంటీ ఆక్సిడెంట్స్ క్యాన్సర్ రాకుండా కాపాడుతాయి. ఎండుద్రాక్షలో ఎసిడిటిని తగ్గించే పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉంటుంది. ఎండుద్రాక్ష తినడం వలన శరీరంలో రక్త కణాలు, హిమోగ్లోబిన్‌ల శాతం పెరగేలా చేస్తాయి. ఎండుద్రాక్షలో వుండే పోషకాలు మెదడు, గుండె, నరాలు, ఎముకలు, కాలేయం చక్కగా పనిచేసేలా చేస్తాయి.

# మీకు బ్లాక్ వాటర్ గురించి తెలుసా.. తాగితే ఎన్నో లాభాలు




సినీ తారల సీక్రెట్ బ్లాక్ వాటర్..! ప్రయోజనాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు.. బ్లాక్ వాటర్.. ఈ పేరు వింటేనే చాలామందికి వికారం, వాంతులు వచ్చేలా ఉంది.. ఎందుకంటే.. తెల్లటి, స్వచ్ఛమైన నీటినే మనం ఎక్కువగా ఇష్టపడతాం. అలాంటి స్వచ్ఛమైన నీటికోసం డబ్బు ఖర్చుపెట్టి మరీ మార్కెట్‌లో కొనుగోలు చేస్తుంటారు. కానీ, ఇక్కడ మాత్రం నల్లగా, కషాయం కంటే దారుణంగా కనిపిస్తున్న ఈ బ్లాక్ వాటర్‌ని సినీ, క్రీడా ప్రముఖులు కొందరు ఎగబడి తాగుతున్నారట. అవును, ఈ మాట నిజమే.. ఎందుకంటే ఇలాంటి బ్లాక్ వాటర్‌లో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయంటున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

బ్లాక్ వాటర్ ప్రయోజనాలు సాధారణ మనం తాగే మంచినీళ్లలో phస్థాయి 7 ఉంటే.. ఈ బ్లాక్ వాటర్‌లో అంతకుమించి ఉంటుందట. అలానే బాడీని హైడ్రేటెడ్, ఫిట్‌గా ఉంచటంలో ఈ బ్లాక్ వాటర్ మెరుగ్గా పనిచేస్తుంది. ఇందులో ఉండే 70% ఖనిజాలు శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచడంతో పాటు జీర్ణప్రక్రియని మెరుగుపరుస్తుంది.శరీరానికి సరిపడా ఈ నీరు తీసుకోవడం వల్ల మలబద్ధకం, అజీర్ణం, జీర్ణశయాంతర ప్రేగు సమస్యలను నివారిస్తుంది.

బ్లాక్ వాటర్‌ని ఎక్కువగా తీసుకోవడం వల్ల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం పొడిబారకుండా చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. మెదడు పనితీరును మెరుగుపరచడంలో ఈ బ్లాక్ వాటర్ సహాయపడుతుందని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నీరు ఏకాగ్రతను పెంచుతుంది, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.

వేసవిలో ఈ నీటిని ఎక్కువగా తీసుకుంటే.. సన్‌స్ట్రోక్ నుంచి బయటపడవచ్చు. బ్లాక్ వాటర్ శరీర వేడిని తగ్గిస్తుంది. బ్లాక్ వాటర్ రక్తపోటును అదుపులో ఉంచడం, కీళ్లలో జిగురు పెంచడంలోనూ శరీర కీలకమైన విధుల్లో పాల్గొంటుంది. జీవక్రియ, నాడీ సంబంధిత విధులను మారుస్తుంది.

మనం రోజూ తీసుకునే నీటిలో సాధారణంగా అకర్బన లవణాలు ఉంటాయి. అయితే బ్లాక్ వాటర్ లో నీరు ఎక్కువ ఆల్కలీన్‌గా ఉంటుంది. అందువల్ల బ్లాక్ వాటర్‌ని తాగడం వల్ల చాలా ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు.

అందుకే, పలువురు హీరోయిన్లు మలైకా అరోరా, ఊర్వశి రౌతేలా, శ్రుతి హాసన్ తదితరులు కూడా ఈ బ్లాక్ వాటర్‌ని తాగుతున్నారట. భారత్‌లో విరాట్ కోహ్లీతో పాటు ప్రస్తుతం బ్లాక్ వాటర్ తాగుతున్న జాబితా కూడా గత కొన్ని నెలల నుంచి క్రమంగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది.

# మగవారి కంటే ఆడవారికే ఎందుకు మైగ్రేన్ ఎక్కువ వస్తుంది?

మైగ్రేన్ అంటే కుడి లేదా ఎడమవైపు తలనొప్పి రావడం. ఒక్కోసారి దీని కారణంగా.. తలలో నరాలు బలహీనపడి ఆలోచనాశక్తి తగ్గిపోతుంటుంది. స్త్రీ, పురుషులు ఇద్దరిలోనూ.. మైగ్రేన్ బాధితులున్నారు. కానీ పురుషుల్లో కంటే.. స్త్రీలలోనే మైగ్రేన్ తో బాధపడుతున్నవారు అధికంగా ఉంటున్నారు. అందుకు కారణం.. ఇంటి పని, ఆఫీస్ పని ఒత్తిడి, సమయానికి ఆహారం సరిగ్గా తీసుకోకపోవడం, తీసుకునే ఆహారంలో సరైన పోషకాలు లేకపోవడమేనని వైద్యులు చెబుతున్నారు. వాటికి తోడు ఎన్నో రకాల ఆలోచనలు, చిన్నచిన్న విషయాలకే ఆందోళన చెందడం..

సాధారణంగా తలనొప్పి వస్తేనే తట్టుకోలేం. వెంటనే దానికి సంబంధించిన ట్యాబ్లెట్ వేసుకుని రెస్ట్ తీసుకుంటాం. లేదంటే.. ఒక టీ లేదా కాఫీ తాగుతాం. నిజానికి టీ, కాఫీ ల వల్ల తలనొప్పి తగ్గదు. వాటిలో ఉండే కెఫీన్ కారణంగా మనం కొంత ప్రశాంతంగా ఉండగలుగుతాం. తలనొప్పినే భరించలేం కదాం. మరి మైగ్రేన్ పెయిన్ వస్తే? అది ఇంకా తీవ్రంగా ఉంటుంది. కనీసం రోజువారి పనులు కూడా చేసుకోలేనంత అవస్థ పెడుతుంది మైగ్రేన్. శరీరంలో విటమిన్ బి లోపం కారణంగా మైగ్రేన్ వస్తుంది.

మైగ్రేన్ అంటే కుడి లేదా ఎడమవైపు తలనొప్పి రావడం. ఒక్కోసారి దీని కారణంగా.. తలలో నరాలు బలహీన పడి ఆలోచనాశక్తి తగ్గిపోతుంటుంది. స్త్రీ, పురుషులు ఇద్దరిలోనూ.. మైగ్రేన్ బాధితులున్నారు. కానీ పురుషుల్లో కంటే.. స్త్రీలలోనే మైగ్రేన్ తో బాధపడుతున్నవారు అధికంగా ఉంటున్నారు. అందుకు కారణం.. ఇంటి పని, ఆఫీస్ పని ఒత్తిడి, సమయానికి ఆహారం సరిగ్గా తీసుకోకపోవడం, తీసుకునే ఆహారంలో సరైన పోషకాలు లేకపోవడమేనని వైద్యులు చెబుతున్నారు. వాటికి తోడు ఎన్నో రకాల ఆలోచనలు, చిన్నచిన్న విషయాలకే ఆందోళన చెందడం కూడా మైగ్రేన్ కు కారణాలు. వీలైనంత వరకూ ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నించాలి. అప్పుడే మెదడుపై ఒత్తిడి పడకుండా.. మైగ్రేన్ కు గురికాకుండా ఉంటారు.

మన శరీరంలో మెటబాలిజం ప్రక్రియలో విటమిన్ బి ముఖ్యపాత్ర పోషిస్తుంది. కార్బోహైడ్రేట్లు, కొవ్వుల నుంచి శక్తిని ఉత్పత్తి చేయడం, ఆ శక్తిని శరీర అవయవాలు వినియోగించుకోవడానికి విటమిన్ బి పనిచేస్తుంది. నిద్రలేమి, ఒత్తిడి, సరైన ఆహారం తీసుకోకపోవడం, అలసట కారణంగా.. నరాల వ్యవస్థపై వాటి ప్రభావం పడి తరచూ తలనొప్పి వస్తుంది. క్రమంగా అది మైగ్రేన్ కు దారితీస్తుంది. ఒక్కోసారి ఇది పక్ష వాతానికి కూడా దారి తీయచ్చు. దీనిన స్పైనల్ కార్డ్ సబ్ అక్యూట్ కంబైన్డ్ డిజనరేషన్ అంటారు.



విటమిన్ బి లోపాన్ని నివారించగలిగితే.. మైగ్రేన్ నుండి విముక్తి పొందవచ్చు. థయామిన్ (విటమిన్ బి1), రైబోఫ్లావిన్ (విటమిన్ బి2) సరైన మోతాదులో శరీరానికి అందని పక్షంలో మైగ్రేన్ వస్తుంది. శరీరానికి విటమిన్ బి1 అందాలంటే బఠానీ, హెూల్ వీట్ బ్రెడ్, నట్స్ వంటివి ఆహారంగా తీసుకోవాలి. అలాగే విటమిన్ బి కోసం పాలు, గుడ్లు, పెరుగు ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి. అలాగే లివర్, మష్రూమ్స్, మాంసం, చేపలు, తాజా అరటి పండ్లు, కమలా పండ్లలో థయామిన్ (విటమిన్ బి1) ఎక్కువగా లభిస్తుంది. రైబోఫ్లావిన్ (విటమిన్ బి2) పాలు, గుడ్లుతో పాటు.. పుట్టగొడుగుల్లో ఎక్కువగా లభిస్తుంది.

# భారీ రాకెట్లు అవసరం: ఇస్రో మాజీ చీఫ్ శివన్



అంతరిక్ష పరిశోధనల్లో ఎంతో పురోగతి సాధిస్తోన్న భారత్.. తక్కువ ఖర్చుతోనే ప్రయోగాలను చేపడుతూ ప్రపంచ దేశాలను ఆకర్షిస్తోంది..

ఓ హాలీవుడ్ సినిమా బడ్జెట్ కన్నా తక్కువ వ్యయంతోనే అంగారక మిషన్ చేపట్టి తన సత్తా చాటుకుంది. ఇలా అంతరిక్ష పరిశోధనల్లో పొదుపు మంత్రంతో దూసుకెళ్తున్నా.. భవిష్యత్తులో భారీ రాకెట్లు అవసరమని ఇస్రో మాజీ చైర్మన్ కే శివన్ అభిప్రాయపడ్డారు. .

'మనకు భారీ సామర్థ్యం కలిగిన రాకెట్లతో పాటు పెద్ద వ్యవస్థలు అవసరం. కేవలం పొదుపు ఇంజినీరింగ్‌తో మనుగడ సాధించలేం. అత్యాధునిక సాంకేతికతతోపాటు అత్యంత శక్తిమంతమైన రాకెట్లు అవసరం. ఇందుకోసం ప్రభుత్వం ఇటీవల ఓ మంచి పనిచేసింది. అంతరిక్ష కార్యకలాపాల్లో ప్రైవేటు సంస్థలకు అనుమతి ఇచ్చింది' అని కే శివన్ పేర్కొన్నారు. దీనిపై ఇప్పటికే ప్రైవేటు రంగం ఆసక్తి చూపుతోందని.. ఫలితాలు కూడా కనిపిస్తున్నాయని అన్నారు. త్వరలోనే అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటారని ఆశిస్తున్నానని చెప్పారు..

తొలిసారి మనిషిని అంతరిక్షంలోకి తీసుకెళ్లే 'గగన్‌యాన్ మిషన్'తో భారత అంతరిక్ష ఆశయాలు మరింత ఊపందుకుంటాయని ఇస్రో మాజీ చీఫ్ శివన్ పేర్కొన్నారు. ఈ సాంకేతికత నిరూపితమైన తర్వాత.. స్పేస్ స్టేషన్ నిర్మాణం, చంద్రుడిపై శాశ్వత అవాసం, ఇతర అంశాల గురించి ఆలోచించవచ్చన్నారు. భారత్ ఇప్పటికే అత్యంత శక్తిమంతమైన క్రయోజెనిక్ ఇంజిన్లను తయారు చేసిందని.. అవి అద్భుతంగా పనిచేస్తున్నాయని అన్నారు. స్పేస్ ఎక్స్ మాదిరిగా పునర్వినియోగ రాకెట్లపై భారత్ ప్రయత్నాలు చేస్తుందా..? అన్న ప్రశ్నకు కే శివన్ బదులిచ్చారు. ప్రస్తుతం నిట్టనిలువు ల్యాండింగ్ ప్రక్రియపై ప్రయోగాలు జరుగుతున్నాయని చెప్పారు.

# హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఎల్‌పీజీ వైజాగ్ ఆర్ఓ మెగా మేళాలోసేఫ్టీ క్లినిక్ క్యాంపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ LPG వైజాగ్ RO మెగా మేళాలో భాగంగా 58వ వార్డు కూర్మనపాలెంలో మహా విశాఖనగర్ పాలికా సంస్థ సామాజిక భవనంలో హెచ్‌పి గ్యాస్ శ్రీ విజయ దుర్గా గ్యాస్ ఏజెన్సీ మెగా మేళా మరియు సేఫ్టీ క్లినిక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్యాస్ ఏజెన్సీ కొత్త స్టవ్‌లపై మెగా సేల్, పాత స్టవ్‌లపై ఎక్స్ఛేంజ్ ఆఫర్, డబుల్ సిలిండర్, కొత్త కనెక్షన్ ఆఫర్ మరియు 5 కిలోల అప్పు సిలిండర్ ఆఫర్‌ను నిర్వహించింది.

అలాగే వినియోగదారులకు సేఫ్టీ క్లినిక్ క్యాంపు నిర్వహించి, గ్యాస్ పరికరాలను వినియోగించేటప్పుడు పాటించాల్సిన భద్రతా చర్యలపై వారికి అవగాహన కల్పించారు. గ్యాస్ ఏజెన్సీ మెకానిక్ సిబ్బంది కూడా తప్పనిసరిగా తనిఖీ చేసి, ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించబడుతుందని వినియోగదారులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో విజయ దుర్గా గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, సిబ్బంది, మెకానిక్ మరియు డెలివరీ బాయ్స్, వినియోగదారులు పాల్గొన్నారు.

# తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది



శనివారం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి టోకెన్ రహిత సర్వదర్శనం కోసం భక్తులు 17 కంపార్టుమెంట్లలో వేచి ఉన్నారు. శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటల సమయం పడుతోంది.

స్వామివారిని 61,904 మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఇక నిన్న శ్రీవారి హుండీ ఆదాయం 3.42 కోట్ల రూపాయలు వచ్చినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది.

స్వామివారికి 31,205 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# 46వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె.కె రాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉత్తర నియోజక వర్గం 46వార్డు కస్తూరినగర్ వద్ద 2కోట్ల 85లక్షల 45వేలు రూపాయల వ్యయంతో కస్తూరినగర్, మధుసూదన్ నగర్, సూరిబాబునగర్, సంతోష్ నగర్, సంజీవయ్య కాలనీ,ప్రాంతాల్లో SW డ్రైన్లు, రోడ్డులు, కల్వర్టుల్లు,రైలింగ్ సామాజిక భవనం, అంగన్వాడి భవనం,నిర్మాణం మరియు పలు అభివృద్ధి పనులు కోసం 46వార్డు డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నగర్ మేయర్ శ్రీమతి గొలగాని హరివెంకటకుమారి, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు EE శ్రీనివాస్, DE భరణి AE ఉమామహేశ్వరరావు, 46 వార్డు నాయకులు కె.చిన్నా,యస్ రామరావు,ఎన్ కృష్ణ,జీ అప్పారావు, లావణ్య, యమ్ వి రమణ,దూదినర్సింగ్ రావు,, కె,శ్రీను, దూర్గభావని, అప్పలరెడ్డి, కె రామరావు, నారాయణరెడ్డి, యడ్ల అప్పారావు, దేవి, విజయలక్ష్మి,గ్రామ పెద్దలు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల గ్రీన్ అంబాసిడర్ లకు పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలి

## ఆగస్టు 21వ తేదీన పాడేరు జిల్లా కలెక్టర్ ముందు ధర్నా



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** గ్రామాలను వీధులను పరిశుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యం పట్ల నిబంధతతో పనిచేస్తూ పర్యావరణ కాపాడుతూ చాలీచాలని వేతనాలతో బ్రతుకు బండి లాగిస్తున్న గ్రీన్ అంబాసిడర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేస్తుంది.

గత 6 నుండి 24 నెలల వరకు బకాయి వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం సరైనది కాదు బకాయి వేతనాలు కోసం విడుదలకై 57 132. 680 జీవోలు ఆమాలు టెండర్స్ విషయంలో హైకోర్టు తీర్పును అమలు చేయాలని- 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం జివో ఎం ఎస్ నెంబర్ 551లో గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులు కనీస వేతనాలు ఇపిఎఫ్ ఈఎస్ఐ మరియు టెండర్ల విధానం అమలు చేయాలని చెప్పింది. ఇందులో కార్మికులను బలి పశువులను చేసే టెండర్లు తప్ప కార్మికులకు ఉపయోగపడే గుర్తింపు కార్డులు కనీస వేతనాలు వంటి కార్యక్రమాలు నేటి వరకు చేపట్టలేదు నాటి తెలుగుదేశం ప్రభుత్వం జియో నెంబర్ 132 జారీ చేసింది ఈ జీవోలన్నీ కాగితలకే పరిమితం అయ్యాయి తప్ప ఏ ఒక్కటి అమలు కాలేదు 2023లో కూడా హైకోర్టు తీర్పు ఇచ్చిన ప్రభుత్వం ఆ దిశగా ఆదేశాలు ఇవ్వడం లేదు కరోనా మహమ్మరి కాలంలో గ్రామపంచాయతీ కార్మికులు ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేశారు .

ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డాక్టర్లు, నర్సులు, ఆశ వర్కర్లు ,మునిసిపల్ గ్రామపంచాయతీ కార్మికులు పోలీసు లను ఫ్రంట్ లైన్ వారియర్స్ అనే ముద్దు పేరు పెట్టి వెట్టి చాకిరీ చేయించారు తప్ప కనీసం మాస్కులు, బ్లౌజులు ,శానిటైజర్ వంటివి కూడా అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు.పలితంగా కార్మికులు మన రాష్ట్రంలో 170 మంది బలయ్యారు. పేరుకే అభివృద్ధిలో ముందు ఉన్న మనే చెప్పుకునే ప్రభుత్వం కరోనాకాలంలో చనిపోయిన మునిసిపల్ కార్మికులకు సుమారు 170 మంది బలి అయ్యారు వారికి ఈరోజు వరకు చిల్లిగవ్వ కూడా చెల్లించలేదు ఇటువంటి పరిస్థితుల్లో గ్రీన్ అంబాసిడర్లకు మున్సిపల్ కార్మికులకు పంచాయతీ కార్మికులకు వారి న్యాయమైన డిమాండ్ తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

# వ్యాపార రంగానికి విశాఖ అనుకూలం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వ్యాపార రంగానికి విశాఖ అనుకూలమైనదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు.

శనివారం ఆమె విశాఖ న్యూ కాలనీ పరిధిలోని శ్రీ కన్య థియేటర్ వద్ద విఎస్ఆర్ ఆటో ఇ - మోటార్స్ నూతన షో రూమును ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాపార రంగానికి విశాఖ నగరం ఎంతో అనుకూలమైనదని, ఎంతోమంది వ్యాపారులు విశాఖలో పెట్టుబడులు పెట్టి వారికి లాభాలతో పాటు ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖ నగరం అభివృద్ధి చెందేందుకు ఎన్నో ప్రణాళికలు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. త్వరలోనే విశాఖ నగరం పరిపాలన రాజధానిగా అవతరించబోతుందని తెలిపారు. ఆటో ఇ - మోటార్స్ ద్వారా పర్యావరణపరంగా ఎటువంటి హాని ఉండదని ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఇ- ఆటోలనే ఉపయోగిస్తున్నారని, ఇటువంటి షో రూమ్ లో ప్రతి నియోజకవర్గ పరిధిలోను ఏర్పాటు చేయాలని అలాగే విఎస్ఆర్ ఆటో ఇ మోటార్స్ దినదినాభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు సిహెచ్ వి రామిరెడ్డి వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో ఫ్లోరిడా, కాలిఫోర్నియాకు హరికేన్ ముప్పు..!



అమెరికాకు ఈ వారాంతం హరికేన్ల ముప్పు పొంచి ఉంది. ముఖ్యంగా కాలి ఫోర్నియాతో పాటు దక్షిణ ఫ్లోరిడా ప్రాంతాలకు ఈ వారాంతంలో హరికేన్ల కారణంగా భారీ వర్షాలు ముంచెత్తే ప్రమాదం పొంచి ఉందని జాతీయ హరికేన్ సెంటర్ తాజాగా ప్రకటించింది. దీంతో ప్రజలు ఇళ్లలోనే ఉండాలని హెచ్చరికలు చేస్తున్నారు. వాస్తవానికి సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఇక్కడ హరికేన్ల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కానీ వాతావరణ మార్పు కారణంగా ముందే ఈ ప్రభావం కనిపిస్తోంది.

అట్లాంటిక్ మహాసముద్రం గుండా కదులుతున్న నాలుగు ఉష్ణమండల వ్యవస్థలు నిన్న రాత్రి నుంచి క్రమంగా బలపడుతూ ఉన్నాయి. గల్ఫ్ ఆఫ్ మెక్సికోలోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్న ఈ వ్యవస్థల కారణంగా.. దక్షిణ ఫ్లోరిడాలో భారీ వర్షాలు తప్పవని నేషనల్ హరికేన్ సెంటర్ తెలిపింది. మయామి-డేడ్, బ్రోవార్డ్‌తో సహా ఫ్లోరిడా కీస్, సౌత్ ఫ్లోరిడా, కొన్ని ప్రాంతాలలో 10 నుండి 15 మైళ్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

గత నెలలో వీచిన హరికేన్ల కారణంగా ఎదురైన వరద పరిస్థితులు తిరిగి పునరావృతం కావొచ్చని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వాస్తవానికి అట్లాంటిక్ హరికేన్ సీజన్ సెప్టెంబర్ 10 కల్లా టాప్ లో ఉంటుంది. వీటి రాక ఆగస్టు మధ్య, అక్టోబర్ మధ్య ఉంటుంది. కాబో వెర్డే దీవులకు పశ్చిమాన కొన్ని వందల మైళ్ల దూరంలో తూర్పు ఉష్ణమండల అట్లాంటిక్‌లో అల్పపీడన ప్రాంతం జల్లులు, ఉరుములతో కూడిన గాలివానల సంకేతాలను ఇస్తోంది.

ఈ వారాంతంలో సౌత్ ఫ్లోరిడా మీదుగా కదిలే ఉష్ణమండల వ్యవస్థ.. పైకి ప్రయాణిస్తున్నందున అధిక వర్షపాతానికి కారణమవుతుందని అంచనా వేస్తున్నారు. కానీ అది వచ్చే వారం అభివృద్ధి చెందితే మాత్రం రాష్ట్రం దాటి పశ్చిమ గల్ఫ్ ఆఫ్ మెక్సికో తీర ప్రాంతంలోకి వెళ్లిపోతుందని అంచనా.

నేషనల్ హరికేన్ సెంటర్ మధ్య, తూర్పు అట్లాంటిక్, గల్ఫ్ ఆఫ్ మెక్సికో అంతా అనేక ఉష్ణమండల వ్యవస్థలను ట్రాక్ చేస్తోంది. ఈ అస్తవ్యస్తమైన ఉష్ణమండల తరంగాలు రేపు దక్షిణ ఫ్లోరిడాను చేరుకోవచ్చని భావిస్తున్నారు. దీని ప్రభావంతో ఈ వారాంతంలో భారీ వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు ఈ ప్రాంతాన్ని ముంచెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తోంది. దీంతో ఫ్లోరిడా వాసులు అప్రత్తమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# కరోనావైరస్ మరో కొత్త వేరియంట్ కలకలం: డబ్ల్యూహెచ్ఓ అలర్ట్

వాషింగ్టన్: ప్రపంచ వ్యాప్తంగా కరోనా వైరస్ వ్యాప్తి, తీవ్రత తగ్గుముఖం పట్టినప్పటికీ కొత్త వేరియంట్లు కలవరపెడుతూనే ఉన్నాయి. తాజాగా, అమెరికాలో కోవిడ్ 19కి చెందిన కొత్త వేరియంట్ గుర్తించారు. ఈ వేరియంట్‌ను బీఏ.2.86 పేర్కొన్నారు. దీనిని అమెరికాతోపాటు డెన్మార్క్, ఇజ్రాయెల్‌లోనూ కనుగొన్నారు. దీంతో అమెరికా వ్యాధి నియంత్రణ కేంద్రం అప్రమత్తమైంది.



ఈ కరోనా కొత్త వేరియంట్‌ను ట్రాక్ చేసే పనిలో నిమగ్నమైంది. ఈ కొత్త రకానికి సంబంధించి పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నామని.. కరోనా వైరస్ నుంచి రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల్లో ఎటువంటి మార్పు లేదని తెలిపింది. ఈ బీఏ.2.86 కొత్త రకానికి సంబంధించి అటు ప్రపంచ ఆరోగ్య సంస్థ(WHO) స్పందించింది.

ఈ వేరియంట్‌లో భారీ సంఖ్యలో ఉత్పరివర్తనాలు చోటు చేసుకుంటున్నందున.. ప్రస్తుతం దీన్ని వేరియంట్ అండర్ మానిటరింగ్ గా పేర్కొన్నామని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. ఈ రకానికి చెందిన సీక్వెన్స్ లు కొన్ని దేశాల్లోనే వెలుగు చూశాయని.. ప్రస్తుతం మూడు వేరియంట్ ఆఫ్ ఇంటెరెస్ట్‌లతోపాటు ఏడు వేరియంట్స్ అండర్ మానిటరింగ్‌లను ట్రాకింగ్ చేస్తున్నట్లు తెలిపింది.

ఈ కొత్త వేరియంట్ వ్యాప్తి, తీవ్రతను అర్థం చేసుకునేందుకు మరింత సమాచారం అవసరమని, దీనిపై ప్రపంచ దేశాలతో ఎప్పటికప్పుడు సమాచారం పంచుకుంటున్నట్లు పేర్కొంది. డబ్ల్యూహెచ్ఓ ప్రస్తుతం 10 వేరియంట్లను పర్యవేక్షిస్తోంది.

కరోనావైరస్ ఆరోగ్య అత్యయిక స్థితి కాకున్నా.. ప్రపంచానికి ఇదొక ముప్పేనని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ ఘెబ్రెయేసస్ తెలిపారు. కొత్తగా గుర్తించిన బీఏ.2.86 వేరియంట్ ప్రస్తుతం పర్యవేక్షిస్తున్నామన్నారు. గుజరాత్‌లో జరుగుతోన్న జీ20 ఆరోగ్య మంత్రుల సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్తగా వెలుగుచూస్తున్న వేరియంట్లలో ఎన్నో పరివర్తనాలు ఉన్నాయన్నారు. దేశాలన్నీ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ఇలాంటి కొత్త వేరియంట్లు గుర్తు చేస్తున్నాయని చెప్పారు.

## బుల్లయ్య కళాశాలలో రక్తదాన శిబిరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల లో రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా మరియు రోటరీ బ్లడ్ బ్యాంక్ వారితో కలిసి సంయుక్తంగా ఈనెల 19 న రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి SHIFT WAVE టెక్నాలజీస్ స్పాన్సర్ చేసింది. బ్లాక్ 8 సెమినార్ హాల్‌లో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డిగ్రీ, పీజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా, రోటరీ బ్లడ్ బ్యాంక్ అధికారులు తమ భాగస్వామ్యాన్ని, సహకారాన్ని అభినందించారు. డాక్టర్ జి మధు కుమార్, సెక్రటరీ మరియు కరస్పాండెంట్ విద్యార్థులందరినీ అభినందించారు మరియు ఒక ఉదాత్తమైన పని కోసం వారి ఉత్సాహం మరియు ప్రమేయాన్ని అభినందించారు.

## 'మేకుల బాబా'..



**విజయవాడ:** నమ్మినవారిని నట్టేట ముంచుతున్నారు కొందరు దొంగబాబాలు. జనం అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అందినకాడికి దోచేస్తున్నారు. తాజాగా.. మేకుల బాబా తెరపైకి వచ్చాడు.. మేకుల బాబా అంటే.. మేకులు కొడితే దోషం పోతుందని నమ్మించే బాబా అన్నమాట.. మేకులు కొడితే దోషం పోతుందంటూ నమ్మించి మోసం చేసిన బురిడీ బాబా బాగోతం బాధితురాలి ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. నకిలీ బాబా మోసం ఘటన తాజాగా విజయవాడలో కలకలం రేపింది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన సుంకర రజనీ మచిలీపట్నం ఇనకుదురులో 14 సెంట్ల స్థలం కొనుగోలు చేసింది. తిరిగి అమ్ముడు పోలేదు. ఈ క్రమంలో ఓ మహిళ మౌలాల అనే బాబాను రజనీకి పరిచయం చేసింది. స్థలం అమ్ముడు పోవాలంటే స్థలంలో మేకులు కొట్టాలని చెప్పి రూ.2.5 లక్షలు తీసుకుని 4 మేకులు పాతాడు. 100 గంజాలు అమ్ముడుపోయేలా చేసి 4 లక్షలు ఇవ్వకపోతే శాపం తగులుతుందని బెదిరించాడు. వేధింపులు పెరగడంతో ఆమె చివరకు పోలీసులను ఆశ్రయించింది. రెండున్నర లక్షలు తీసుకుని పూజలు చేసి నాలుగు మేకులు పాతి పెట్టిన మౌలాల.. నమ్మకం కుదిరేందుకు 100 గజాలు అమ్మించాడు. మోసపోయామని గుర్తించిన బాధితురాలు రజనీ.. ఇనకుదురు పోలీసులను ఆశ్రయించింది.

దీంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మెకుల బాబా.. నమ్మించి మోసం చేసిన ఘటన ఇప్పుడు బెజవాడ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. తన దగ్గర రూ.రెండున్నర లక్షల వరకు తీసుకుని బాబా పూజలు చేసినట్లు బాధితురాలు పేర్కొంటోంది. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏపీలో డ్రైవింగ్ లైసెన్సు కార్డుకు చెల్లుచీటీ




మారుతున్న పద్ధతులకు అనుగుణంగా.. తనను తాను అప్‌డేట్ చేసుకోవాల్సిన అవసరం ప్రభుత్వం మీద ఉంది. ఆ విషయంలో ఏపీలోని వైసీపీ సర్కారు ముందుంది. దశాబ్దాల తరబడి ఉన్న విధానాలకు అందివచ్చిన టెక్నాలజీ సాయంతో చెక్ చెప్పేస్తూ.. మరింత సులువైన మార్గాల దిశగా అడుగులు వేస్తోంది. వాహనాల్ని నడిపేందుకు అవసరమైన డ్రైవింగ్ లైసెన్సుకు కార్డుల్నిజారీ చేయటం.. అదే సమయంలో వాహనాల రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఆర్సీ కార్డుల్ని ఇవ్వటం తెలిసిందే.

ఇకపై అలాంటిదేమీ లేకుండా ఈ లైసెన్సు.. ఈ- ఆర్సీ బుక్ ను పంపేలా మార్పులు చేశారు. తాజాగా దీనికి సంబంధించిన కీలక నిర్ణయాన్ని తీసుకుంది ఏపీ సర్కారు. ఇప్పటివరకు ఉన్న కార్డు సిస్టంకు చెక్ పెట్టి.. కొత్త విధానాన్ని తెర మీదకు తీసుకొచ్చింది.ఇకపై యాప్ నుంచి డౌన్ లోడ్ చేసుకున్న ఈ లైసెన్సును తమతో ఉంచుకుంటే సరిపోతుంది. దీనికి సంబంధించిన హార్డ్ కాపీ లేదంటే.. సాఫ్ట్ కాపీని మొబైల్ ఫోన్ లో చూపించటం ద్వారా లైసెన్సుదారులకు మరింత సులువుగా లైసెన్సుల్ని జారీ చేయనున్నారు.

అంతేకాదు.. ఇప్పటివరకు డ్రైవింగ్ లైసెన్సులకు.. ఆర్సీ బుక్ లకు పంపేందుకు రూ.200, పోస్టల్ ఛార్జీల కింద రూ.25 వసూలు చేసేవారు. ఇకపై అలాంటి చార్జీల భారం ఉండదు. ఇకనుంచి డిజిటల్ లైసెన్సు.. ఆర్సీకార్డుల్ని జారీ చేయటం ద్వారా వాహనదారులకు ధ్రువ పత్రాల్ని తమ వెంట తీసుకెళ్లాల్సిన కష్టం తప్పనుంది. మొబైల్ లో డౌన్ లోడ్ చేసుకున్న ఈ-పత్రాల్ని చూపిస్తే సరిపోతుంది. ఈ మధ్యన పలురాష్ట్రాలు కొత్త విధానాన్ని ఫాలో అవుతున్న వేళ.. ఏపీలో ఆ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చేశారు. ఇకపై పోలీసులు.. రవాణా శాఖాధికారులు తనిఖీలుచేసినప్పుడు.. పాత విధానంలో మాదిరి కార్డుల్ని చూపించాల్సిన అవసరం లేకుండా.. ఈ-లైసెన్సుల్ని మొబైల్ లో చూపిస్తే సరిపోతుంది.

# అభివృద్ధి కోసం మరింత బాధ్యతగా పనిచేద్దాం



**విజయనగరం:** మరింత బాధ్యతాయుతంగా పనిచేసి, అభివృద్ధిలో రాష్ట్రంలోనే జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో, బొబ్బిలి నియోజకవర్గ అభివృద్ధిపై కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వ్యవసాయం, నీటి పారుదల, నాడు నేడు, వైద్యారోగ్యం, గృహనిర్మాణం, డ్వామా, పంచాయితీరాజ్, గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్న స్వచ్ఛ సంకల్పం తదితర అంశాలపై సమీక్షించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖాపరంగా బొబ్బిలి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రగతి నివేదికలను వివరించారు.

ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి మంత్రి ముత్యాలనాయుడు మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు వెళ్లినప్పుడే ప్రగతి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని సమస్యలను ముందుగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రస్థాయి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, వాటిని పరిష్కరిస్తామని అన్నారు. అధికారులు ప్రతీ పనికీ నివేదికలు, అనుమతులకోసం వేచి చూడకుండా, తమ పరిధిలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ పరిస్థితి పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. శతశాతం ఈ క్రాప్ నమోదు కావాలని, లేదంటే రైతులు నష్టపోతారని సూచించారు. శివారు భూములకు సైతం సాగునీరు అందేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

అక్టోబరు నాటికి అన్ని సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణాన్ని పూర్తిచేసి, వినియోగంలోకి తేవాలని మంత్రి స్పష్టం చేశారు. యుద్ధప్రాతిపదికన అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని, గడప గడపకు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పిహెచ్‌సిలు, సిహెచ్‌సిల భవనాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆసుపత్రుల్లో లైట్లు, ఫ్యాన్లు పూర్తిస్థాయిలో బిగించాలని, కిటికీలను మెష్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆసుపత్రులకు వచ్చే రోగులను ఆప్యాయంగా పలకరించాలని వైద్యారోగ్య సిబ్బందిని కోరారు. ఉన్నతాధికారులు తరచూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తనిఖీ చేయాలని సూచించారు. ఇళ్లపై వెళ్తున్న విద్యుత్ వైర్లను ప్రక్కకు మార్చి, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, పాత విద్యుత్ స్థంభాల స్థానంలో సిమ్మెంటు స్థంభాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, బొబ్బిలి సిహెచ్‌సి అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులను ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. పడకల సంఖ్యను 50కి పెంచాలని, దానికి అసరమైన సామగ్రి కోసం తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. తెర్లాంలో విద్యుత్ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, పెద్ద మండలం కావడంతో, పూర్తిస్థాయిలో విద్యుత్ సిబ్బందిని నియమించాలని కోరారు. విద్యుత్ సరఫరా నిర్వహణ మరింత మెరుగు పర్చాలన్నారు. ఇనప విద్యుత్ స్థంభాల స్థానంలో సిమ్మెంటు స్థంభాలను వేయాలని సూచించారు. సచివాలయ భవనాలు, ఆర్‌బికెలు, వెల్ నెస్ సెంటర్ల భవనాలను పూర్తి చేయడానికి అదనపు నిధులను విడుదల చేస్తూ, ప్రభుత్వం జీవో జారీ చేసిందని, పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.

బొబ్బిలి ఎంఎల్‌ఏ శంబంగి వెంకట చినప్పలనాయుడు మాట్లాడుతూ, నియోజకవర్గంలోని పలు సమస్యలు ప్రస్తావించారు. గొల్లపల్లిలో కొత్త ఆర్‌బికెను మంజూరు చేయాలని కోరారు. తెర్లాం, ఇతర మండలాల్లో విద్యుత్ సమస్యలను ప్రస్తావించారు. తోటల మధ్యనుంచి విద్యుత్ లైన్లు వేశారని, వాటిని రోడ్డు ప్రక్కకు మార్చాలని కోరారు. వ్యవసాయ కనెక్షన్లు పెండింగ్ లేకుండా వెంటనే ఇప్పించాలన్నారు. బొబ్బిలి సిహెచ్‌సిలో పడకల సంఖ్యను పెంచాలని, పై అంతస్థు నిర్మాణానికి నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, సిపిఓ పాదిలాపు బాలాజీ, బొబ్బిలి మున్సిపల్ ఛైర్మన్ మురళీకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, బొబ్బిలి నియోజకవర్గంలోని ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

## రెండు వార్డ్ మెంబర్లు వైసీపీ ఖాతాలోకి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని చిన్న దొడ్డి గళ్ళు రేబాక గ్రామాలలో వార్డ్ మెంబర్లకు ఉప ఎన్నికలు జరగగా వాటి నుండి పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులు వైసిపి పార్టీ నుండి గెలిచారు చిన్నదొడ్డిగళ్ళు గ్రామంలో 1వ వార్డు నుండి నాయుడు నానాజీ గెలుపొందారు రేబాకగ్రామం లో 3వార్డు నుంచి సాదిరెడ్డి బుజ్జమ్మ గెలుపొందారు. వీరిరువురికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి వారికి ధ్రువపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలోరాష్ట్ర మౌలిక సదుపాయాలు ఉపాధికల్పన డైరెక్టర్ మరియు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఎంపీపీ వెలగ ఈశ్వరరావు తోట సత్తిబాబు పంచాయతీ కార్యదర్శులు పీవీపీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారుతున్న ఆదివాసి గిరిజనులు బతుకులు చిమ్మ చీకటిగా ఉన్నాయి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** శనివారం అరకు వేలి మండలం పెద్దలబుడు పంచాయతీ లింబగడ గ్రామం లో ఏపి లిఆదివాసి కాంగ్రెస్ చైర్ పర్సన్ అరకు వేలి నియోజకవర్గం ఇంచార్జి పాచిపెంట శాంత కుమారి పర్యటించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు అరకు వేలి మండలం లింబగుడ గ్రామంలో రోడ్డు, బ్రిడ్జి ,భూమి పట్టాలు, డ్రైనేజీ , మంచి నీరు సౌకర్యం లేక ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్నా మంచినీరు, డ్రైనేజీ, రోడ్డు, బ్రిడ్జి, భూమి పట్టాలు తక్షణమే గ్రామానికి ఏర్పాటు చేయాలని గ్రామ సమస్యలను అధికారుల దృష్టిలో తీసుకోని వేళి సమస్యలను పరిష్కరించే వారకు పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాను అన్నారు .డ్రైనేజీ లేక వర్షం పడితే ఇంటి లోపల వరద నీరు ప్రవహిస్తుంది. రోడ్డు సౌకర్యం లేక ఎక్కడికి వెళ్ళలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి, రోడ్డు మార్గం వెయ్యడానికి, బ్రిడ్జి కట్టడానికి ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేయకపోవడం వల్ల కాంట్రాక్టులు ముందుకు రాలేక పోతున్నారు బాధాకరమైన విషయం ఇప్పటికైన ఈ కాటేజీ నిర్మాణానికి రోడ్డు మార్గానికి ఎస్టిమేషన్ వేసి పూర్తి బాధ్యత వహించి నిధులు తక్షణమే మంజూరు చేసి ప్రజలకు తారు రోడ్డు , మంచి మీరు సౌకర్యం కల్పించాలి. అలాగే గ్రామ ప్రజలకు భూములను అనుభవిస్తున్న అనుభవ దారులందరికి సర్వే నిర్వహించి పట్టాలు, పాస్ పుస్తకాలు తక్షణమే కల్పించాలి. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏజెన్సీ ప్రాంతాలకు అభివృద్ధి కోసం కొన్ని వేలకోట్లు నిధులు మంజూరు చేస్తున్నాను అంటున్నారు ఆ నిధులు ఏమయ్యాయి ఎక్కడ ఉంది అభివృద్ధి ,అభివృద్ధి అంటున్నారు ఇదేన అభివృద్ధి ఇదేనా నిదర్శనం అర్థం చేసుకోవాలి. ఐ.టి.డి.ఏ నిధులతో నైనా, ఎస్సీ, ఎస్టీ, సప్లైన్ నిధులుతో ఇప్పటికైనా గిరిజనుల గ్రామ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పాచిపెంట శాంత కుమారి డిమాండ్ చేశారు లేనియెడల కాంగ్రెస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడానికి కూడా ప్రజల తర్పున సిద్ధంగా ఉన్నాం అని శాంతకుమారి తెలిపారు ఈకార్యక్రమానికి అరకు వేలి మండల అధ్యక్షులు బోయి మోహన్ రావు,మండల వైస్ ప్రెసిడెంట్ పాంగి గంగాధర్,ఆఫీస్ ఇంచార్జి జంపరంగి వెంకట్ బాబు , శిరంగం అప్పలరాజు, శిరంగం భీమరాజు, సోలంగి ధర్మరాజు, సోలంగి ప్రసాద్ కోర్ర ప్రసాద్ కోర్ర రాంమూర్తి, సోలంగి సుశీల, సోలంగి అసమ్మ గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్రేగ్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ ఆవరణలో ఉచిత ఫల మొక్కలు పంపిణీ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ జిల్లా ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో స్థానిక క్రేగ్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత ఫల మొక్కలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా, కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా మాట్లాడుతూ కాకినాడ పట్టణాన్ని క్లీన్, గ్రీన్ గా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసీసీ) నేతృత్వంలో నేడు కాకినాడ పట్టణంలో సుమారుగా 11వేల మొక్కలను 450 పైన సంస్థలకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో మొక్కలు నాటి కొంత కాలం సంరక్షణ బాధ్యత తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మంచి వాతావణం అందించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రతి మండాలనికి 10వేల మొక్కలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.

కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ కాకినాడ పట్టణంలో రూ.10 లక్షల విలువైన మొక్కలు పంపిణీ చేయడం శుభపరిణామం అన్నారు. మొక్కను తీసుకుని వెళ్లిన ప్రతి వ్యక్తి మొక్క పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఒక్కసారి మొక్కను నాటితే అది 40 సంవత్సరాల పాటు మంచి ఆక్సిజన్ మనకు అందిస్తుందని ఆయన తెలిపారు. కలెక్టర్, ఎమ్మెల్యే ఇతర ప్రజాప్రతినిధులు క్రైస్తవ నాయకులతో కలిసి చర్చ్ ఆవరణలో మొక్కలు నాటి మొక్కల పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షులు రీక్కీ గూటం, ప్రెసిడెంట్ జోసెఫ్ బెన్నీ, స్టీఫెన్ ఆనంద్, వివిధ క్రైస్తవ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల నడకదారుల్లో విక్రేతలకు టీటీడీ తాజా మార్గదర్శకాలు



ఇటీవల తిరుమల నడకదారిలో లక్షిత అనే చిన్నారి చిరుత దాడిలో మృతి చెందడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, టీటీడీ అనేక చర్యలు తీసుకుంటోంది. తాజాగా, టీటీడీ ఈవో ధర్మారెడ్డి అటవీశాఖ, పోలీస్, ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. నడకమార్గాలకు సమీపంలోకి వన్యప్రాణులు రాకుండా ఏంచేయాలన్నదానిపై సూచనలు, సలహాలు స్వీకరించారు.

ఈ క్రమంలో అలిపిరి, శ్రీవారి మెట్టు నడకమార్గాల్లో విక్రయదారులకు తాజా మార్గదర్శకాలు జారీ చేశారు. దీనిపై ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ, అలిపిరి నడకమార్గంలోనే 100కి పైగా ఆహార పదార్థాలు, తినుబండారాలు విక్రయించే దుకాణాలు ఉన్నాయని, వీటిలో ఇకపై పండ్లు, కూరగాయలు విక్రయించరాదని స్పష్టం చేశారు.

భక్తులు ఈ పండ్లు, కూరగాయలు కొనుగోలు చేసి జింకలు, దుప్పులు వంటి సాధు జంతువులకు తినిపిస్తుండడం వల్ల... నడకమార్గాలకు సమీపంలో వన్యప్రాణుల సంచారం అధికమైందని ధర్మారెడ్డి వివరించారు. ఆయా జంతువుల కోసం క్రూరమృగాలు నడకదారులకు చేరువలోకి వస్తున్నాయని, భక్తులపై దాడి చేస్తున్నాయని తెలిపారు.

నడకదారుల్లో ఇకపై పూర్తిస్థాయిలో సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని వెల్లడించారు.

# తెలంగాణ బీజేపీలోకి భారీగా చేరికలు



ఎన్నికలు దగ్గరపడుతోన్న తరుణంలో తెలంగాణ బీజేపీ మైండ్‌గేమ్ మొదలుపెట్టింది. ఎలాగైనా అధికారంలోకి రావాలనుకుంటోన్న కాషాయదళం సర్వశక్తులూ ఒడ్డుతోంది. అందుకోసం వలసలపై ఫోకస్‌పెట్టి సీక్రెట్ ఆపరేషన్ చేస్తోంది. మొన్న ఈటల అదే చెప్పారు. నిన్న రఘునందన్ అదే మాటన్నారు. టీబీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి కూడా వాళ్లిద్దరు చెప్పిందే చెప్పారు. గుట్టుచప్పుడు కాకుండా ముఖ్యనేతలకు గాలమేసింది బీజేపీ. అది కూడా ఇద్దరో ముగ్గురో కాదు... ఏకంగా 22మంది!. అవును, 22మంది మెయిన్ లీడర్స్... తెలంగాణలో రాజకీయ ముఖ చిత్రం రోజురోజుకీ మారుతోంది. ఎన్నికలు దగ్గరపడుతోన్న తరుణంలో పొలిటికల్ హీట్ పెరుగుతోంది. పార్టీలు అస్త్ర శస్త్రాలతో ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే అధికార పార్టీ బీఆర్ఎస్ దూకుడు పెంచగా, కాంగ్రెస్ సైతం పావులు కదుపుతోంది. ఇదిలా ఉంటే బీజేపీ తెలంగాణ రాజకీయాల్లో మాస్టర్ స్ట్రోక్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలను తమ పార్టీలోకి లాగేందుకు సీక్రెట్ ఆపరేషన్‌ను చేపడుతున్నట్లు వార్తలు స్తున్నాయి. ఇప్పటికే బీజేపీలో చేరేందుకు 22 మంది నాయకులు సిద్ధంగా ఉన్నారని బీజేపీ నేతలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు సూచనప్రాయంగా తెలిపారు.

**అందుకే రూటు మార్చిందా..**

పొంగులేటి, జూపల్లి ఎపిసోడ్ తర్వాత బీజేపీ రూటు మార్చినట్లు స్పష్టమవుతోంది. బహిరంగంగా చర్చలు జరపడం వల్లే వాళ్లిద్దరూ చేజారిపోయారని అంచనాకి వచ్చిన కమలదళం, ఇప్పుడు సీక్రెట్‌గా ఆపరేషన్ చేపడుతోంది. మరి, ఇది మైండ్‌గేమో లేక సీక్రెట్ ఆపరేషనో తెలియదుగాని, 22మంది ముఖ్యనేతలు పార్టీలో చేరడం ఖాయమంటోంది బీజేపీ.అమిత్‌షా ఖమ్మం సభలో కొందరు చేరతారని, మిగతా లీడర్లు త్వరలోనే కమలం గూటికి వస్తారని చెబుతున్నారు. అయితే, ఆ 22మంది నేతలు బీఆర్ఎస్ వాళ్లా? లేక కాంగ్రెస్ వాళ్లా తెలియాలంటే మరో వారం రోజులు ఆగాల్సిందే!

# భూకబ్జాకు గురైన జీవీఎంసీ స్థలాన్ని అధికారులు తక్షణం స్వాధీన పరుచుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కోట్ల రూపాయలు విలువైన మిరియాల కాలనీ లో ఉన్న సర్వేనెంబర్ 348 స్థలాన్ని జీవీఎంసీ స్వాధీనం చేసుకోవాలని లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జీవీఎంసీ కార్యాలయాన్ని ముట్టడి స్తామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ శాసనమండలి సభ్యుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక జీవీఎంసీ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారి జనార్ధన్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి అమర్నాథ్ అండదండలతో వైసిపి నేత పలకా రవి అక్రమంగా భవనాన్ని నిర్మిస్తున్నారని 50 రోజుల క్రితం అఖిలపక్ష నాయకులు భూ ఆక్రమణను జీవీఎంసీ కమిషనర్ కు విన్నవించడం జరిగిందన్నారు. అయినప్పటికీ నిమ్మకు నీరు ఎత్తినట్టు జీవీఎంసీ అధికారులు చూస్తున్నారు తప్ప తగిన చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. పేదవాళ్లు రెండు గజాల జీవీఎంసీ స్థలంలో నిర్మాణం చేస్తే నిర్మాణాలను కూల్చేసి హడావుడి చేసే జీవీఎంసీ అధికారులు కోట్ల రూపాయల విలువైన భూమిలో అక్రమ నిర్మాణం జరుగుతుంటే ప్రేక్షక పాత్ర వహించడం సరికాదన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ తో నాగ జగదీష్ ఫోన్లో మాట్లాడుతూ వైసిపి నేత అతనికి ఉన్న స్థలం కంటే మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి 11 సెంట్లు స్థలం లో ఇంటిని నిర్మిస్తున్న ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అఖిలపక్ష నాయకుల ఫిర్యాదులు లోకాయుక్త ఫిర్యాదు నీకు పట్టదా అని అన్నారు. దీనిపై జోనల్ కమిషనర్ చక్రవర్తి మాట్లాడుతూ సోమవారం ఈ విషయంపై చర్చిద్దాం అని తన క్యాంప్ లో ఉన్నానని చెప్పారు. గతంలో మున్సిపాలిటీకి చెందిన 16 సెంట్లు ప్రభుత్వ భూమిని ఉద్యోగులకు గృహాలకు హౌసింగ్ సొసైటీ సహకారంతో ఎల్ఐసి తరహా గృహాలను నిర్మించారని, దాని పక్కన తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కళ్యాణ మండపం నిర్మించగా ప్రస్తుతం సచివాలయంగా వినియోగిస్తున్నారని అన్నారు పక్కనే ఉన్న స్థలాన్ని వైసిపి నేత భూకబ్జా చేసి మంత్రి అండదండలతో భవనాన్ని నిర్మిస్తున్న జీవీఎంసీ పట్టించుకోలేదన్నారు. మున్సిపల్ సర్వేర్లతో అక్కడ ఉన్న మొత్తం స్థలాన్ని సర్వే చేయించి ప్రజల ఆస్తి అయిన స్థలాన్ని పరిరక్షించాలని ఆయన అన్నారు. లేనిపక్షంలో జీవీఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని నాగ జగదీష్ హెచ్చరించారు. కార్యక్రమంలో 84వ వార్డు ఇంచార్జ్ మాధ%శీ% శెట్టి నీల బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కోట్ని రామకృష్ణ, సూరే సురేష్, కుప్పిలి జగన్, బోడి వెంకట్రావు, ఆళ్ల రామచంద్రరావు, పూడి త్రినాథ, గుడాల సత్యనారాయణ ముదిరాజ్, మల్ల గణేష్, బుద్ధ భువనేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వై వి సుబ్బారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన దిలీప్ కుమార్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ బోర్డ్ (ఏపీఐడబ్ల్యూఏ) చైర్మన్గా నియమితులైన దంతులూరి దిలీప్ కుమార్ శుక్రవారం హైదరాబాద్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన దిలీప్ కుమార్ గారిని అభినందించారు.



తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి నీ దర్శనం చేసుకున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ , ఆంధ్రప్రదేశ్ ఇన్ లాండ్ వాటర్‌బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్.

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)

# వినియోగదారుల చట్టంతో సత్వర న్యాయం




విశాఖపట్నం : వినియోగదారుల చట్టం ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (డీసీడీఆర్‌సీ)-1 అధ్యక్షురాలు జి.తనూజ పేర్కొన్నారు. కలక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం జరిగిన కార్యక్రమంలో 'మేలుకో ... హక్కులు తెలుసుకో అందరి చుట్టం ... వినియోగదారుల రక్షణ చట్టం' పేరుతో కన్స్యూమర్ ఆర్గన్కెజేషన్స్ ఫెడరేషన్ రూపొందించిన బ్రోచర్‌ను ఆమె విడుదల చేశారు. ఈ సందర్భంగా తనూజ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారుల రక్షణ చట్టంపై కరపత్రాలు, పుస్తక ప్రచురణల ద్వారా వినియోగదారుల సంఘాలు విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మోసాలపై అప్రమత్తంగా ఉండటానికి ప్రజలకు సమాచారం అందజేయడం, విషయ పరిజ్ఞానం కల్పించడం ధ్యేయంగా స్వచ్ఛంద సంస్థలు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో కన్స్యూమర్ ఆర్గన్కెజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ, డీసీడీఆర్‌సీ-2 అధ్యక్షురాలు జి.వెంకటేశ్వరి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జి.సూర్యప్రకాశరావు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం పై అవగాహన కలిగి ఉండాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజలందరూ వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం పై అవగాహన కలిగి ఉండాలని మెట్రో పొలిటన్ సెషన్స్ జడ్జి ఎస్. శ్రీదేవి అన్నారు. శనివారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో వినియోగదారుల మండలి న్యాయమూర్తి గేదెల వెంకటేశ్వరి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు . దీనికి ముఖ్య అతిధిగా విశాఖ మెట్రో పొలిటన్ సెషన్స్ జడ్జి ఎస్. శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల పరిరక్షణ చట్టం అమలుకు ఎల్లప్పుడు కృషి చేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులను చైతన్య పరిచేలా వారి హక్కుల గురించి తెలియజేసారు. పోలీస్ శాఖ వారికి జారీ చేసిన వారెంట్లను సక్రమంగా అమలు పరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనితో పాటు వినియోగదారుల మండలికి పోలీస్ శాఖ నుండి లైసనింగ్ అధికారిని నియమించడానికి కృషి చేస్తామన్నారు. సెయింట్ జోసెఫ్ కళాశాల డిగ్రీ విద్యార్థులు గ్రామీణ, గిరిజన, పట్టణ ప్రాంతాల్లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం పై సర్వే నిర్వహించి రిపోర్టు అందజేసారు. మెట్రో పొలిటన్ సెషన్స్ జడ్జి చేతుల మీదుగా విద్యార్థులకు ఇంటర్న్ షిప్ సర్టిఫికేట్లు అందజేసారు.

ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి చైర్మన్ తనుజ రెడ్డి, మెంబర్లు కె.రమణబాబు, పి.విజయదుర్గ, వి.కృష్ణమూర్తి, వినియోగదారుల సంఘం చైర్మన్ మర్రి సత్యనారాయణ,జిల్లా సివిల్ సప్లై అధికారి సూర్యప్రకాష్ రావు, సీనియర్ న్యాయవాదులు, వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థల ప్రతినిధులు, సేవా సంస్థల కార్యకర్తలు, వినియోగదారుల మండలి సిబ్బంది పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులను వేధించడం తగదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ పరిధిలోని చిరు వ్యాపారస్తులనుండి టాస్క్ ఫోర్స్ పేరుతో జీవీఎంసీ సిబ్బంది డబ్బులు గుంజేస్తున్నారని మాజీ శాసనమండలి సభ్యుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు శనివారం జీవీఎంసీలో సంబంధిత అధికారి రజనీతో మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వినియోగం అరికట్టేందుకు హోల్ సేల్ వ్యాపారులు, వాటి తయారీదారులపై చర్యలు తీసుకోవాలని తప్ప చిరు వ్యాపారులను బెదిరించి డబ్బులు వసూలు చేయడం తగదు అన్నారు. రజిని స్పందిస్తూ ఇంతవరకు తన దృష్టికి ఈ విషయం తన దృష్టికి రాలేదని తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# బ్రాండిక్స్ బస్ ప్రమాదం లో గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి ఉష ప్రైమ్ ఆసుపత్రిలో బ్రాండిక్స్ బస్ ప్రమాదం లో గాయపడిచికత్స పొందుతున్న కార్మికులను ఏఐటీయూసీ, బి ఎస్. పి, ఆమ్ ఆద్మీ, సీపీఐ నాయకులు పరామర్శించారు.

ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన. లక్ష్మణ, బీ ఎస్. పి నాయకులు సూది కొండ మాణిక్యాల రావు, ఆమ్ ఆద్మీ నాయకులుకోణతాల హరినాథ్ బాబు, సీపీఐ నాయకులు భద్రం మాట్లాడుతూ భాదితులకు మెరుగైన వైద్యం అందించాలనీ డిమాండ్ చేశారు.

బ్రాండిక్స్ బస్సులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని డ్రైవర్ల కు తగినంత విశ్రాంతి లేకపోవడం వలన వేగంగా ప్రయాణాలు చేయడం వలన ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాలు అరికట్టేందుకు బ్రాండిక్స్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించి గాయాలు మానేవరకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ నేత కొల్లి. సత్యారావు పాల్గొన్నారు.

# 4 ఎకరాలలో యంత్రం ద్వారా వరినాట్లు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గము రాంబిల్లి మండలంలో మామిడివాడ గ్రామానికి చెందిన పెంటకోట సూర్యనారాయణ పొలంలో 4 ఎకరాలలో శనివారంనాడు యంత్రం ద్వారా వరి నాట్లు వేసినట్లు మండల వ్యవసాయాధికారి సి.సుమంత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎకరానికి 15 కేజీ ల విత్తనము అవసరం అవుతుందని, ట్రే లలో పెంచిన 20-25 రోజుల నారును జీలుగ వేసి దమ్ము చేసిన పొలంలో యంత్ర సాయంతో నాటడం జరిగిందన్నారు.దీ నవల్ల విత్తనాల ఖర్చు, కూలీల ఖర్చు, సమయం ఆదా అయి రైతుకు ప్రయోజనం చేకూరుతూ ఎకరానికి సుమారు 4000/- రుపాయల వరకు ఖర్చు ఆదా అవుతుందని తెలియజేశారు.ఎ ఈ ఓ సంతోషి, ఎమ్ పి ఈ ఓ రామారావు,వి ఎ ఎ ప్రశాంతి, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# సుజల స్రవంతి ప్రాజెక్టు పూర్తి చేయాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం సుజల స్రవంతి ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు స్థానిక రోటరీ కళ్యాణమండపంకు శనివారం రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిపిఐ ప్రచార జాత బస్సుయాత్ర విచ్చేసింది. ఈ సందర్భంగా జరిగిన సభలో రామకృష్ణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి సుజల స్రవంతి దోహదపడుతుందన్నారు ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందన్నారు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని డిమాండ్ చేశారు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని కోరారు పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదన ఎత్తుతో నీటి నిల్వతో నిర్మించాలని కోరారు అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి సిపిఐ సీనియర్ నాయకులు సత్యనారాయణ మూర్తి జిల్లా కార్యదర్శి తో పాటు సిపిఐ నాయకులు తెలుగుదేశం నాయకులు ప్రసంగించారు సిపిఐ పోరాటానికి సంఘీభావం తెలియజేశారు ఈ కార్యక్రమంలో మల్ల సురేంద్ర సిపిఐ నాయకులు వైన్ భద్రం .దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# వార్డులలో వేగంగా జరుగుతున్న ఓటర్ ధృవీకరణ

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 22,23వార్డులలో గల పోలింగ్ బూత్ లలో బి ఎల్ ఓ లు ఓటర్ల ధృవీకరణను శనివారంనాడు చేపట్టారు.ఈ సందర్భంగా రాజకీయ పార్టీ నేతలు వారి పరిధిలో ఉన్న ఓటర్ల వివరాలు దృవీకరణ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ రాంబాబు,అరవింద్, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# ఆఫీసులకు రాకుంటే ఇంటికే

## ఉద్యోగులకు మెటా హెచ్చరిక

Meta

కరోనా సమయంలో మొదలైన వర్క్ ఫ్రమ్ హోమ్ వాతావరణం నుంచి ఇంకా కొందరు ఉద్యోగులు బయటకు రావటం లేదు. వారానికి మూడు రోజులు ఆఫీసులకు వచ్చి పనిచేయాలని ఇప్పటికే పలు కంపెనీలు సూచిస్తున్నా పట్టించుకోవడం లేదు. దాదాపు అన్ని కంపెనీల్లో ఇలాంటి పరిస్థితే నెలకొంది. ఈ నేపథ్యంలో మార్క్ జుకర్ బర్గ్‌కు చెందిన మెటా సంస్థ ఉద్యోగులకు వార్నింగ్ ఇచ్చింది. వారంలో మూడు రోజులు ఆఫీసుకు రావాలని సూచించింది. ఒకవేళ నియామవళిని ఉల్లంఘిస్తే ఇంటికెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించింది. సెప్టెంబరు 5 నుంచి వారానికి మూడు రోజుల పాటు ఆఫీసులకు వచ్చి పనిచేయాల్సిందేనని ఉద్యోగులకు జారీ చేసిన నోటీసులో మెటా పేర్కొంది. ఒకవేళ పదేపదే నియమాలను ఉల్లంఘిస్తే ఉద్యోగాలు తొలగిపోయే ప్రమాదమూ ఉంటుందని హెచ్చరించింది. కార్యాలయాలకు వస్తున్నదీ లేనిదీ తనిఖీ చేయాలని మేనేజర్లకు సూచించింది. ఉద్యోగుల మధ్య బంధాలు బలోపేతం చేయడానికి, టీమ్ వర్క్‌కు ఈ నిర్ణయం దోహదపడుతుందని నోటీసులో పేర్కొంది. అయితే, ఈ నిర్ణయం నుంచి రిమోట్ ఉద్యోగులను మెటా మినహాయించింది. 'ఆఫీసులో ఉంటూ పనిచేస్తేనే మంచి పురోగతి సాధించగలుగుతాం. ఇంట్లో ఉంటూ వర్క్ చేసే వారి కంటే ఆఫీసుకు వచ్చి పనిచేసే వారే మంచి ఫలితాలను పొందుతున్నారు' అని జుకర్‌బర్గ్ గతంలోనే ఓ సందర్భంలో ఉద్యోగులతో అన్నారు.

# విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో అందరినీ ఆకట్టుకుంటున్న ఫోటో ప్రదర్శన!





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా విశాఖ ఉక్కు కర్మాగారం లోని ఉక్కు హౌస్ లో ఈ రోజు, రేపు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యొక్క కార్పొరేట్ కమ్యూనికేషన్స్ విభాగం మరియు వాల్తేరు ఫోటోగ్రాఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేశారు.

ఉక్కునగరం లోని ఉక్కు హౌస్ లో ఫోటో ప్రదర్శనను RINL సిఎండి అతుల్ భట్ ప్రారంభించారు. ఫోటో ప్రదర్శనలో ప్రదర్శించిన చిత్రాలను ఆయన ఎంతో ఉత్సాహంతో తిలకించారు.

ముఖ్యంగా విశాఖ ఉక్కు కర్మాగారం ప్రారంభ దశలో, నిర్మాణ దశ నాటి చిత్రాలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. చిత్రాలు చరిత్రను చిరకాలం భద్ర పరుస్తాయని వచ్చే తరాలకు చరిత్రను అందిస్తాయని శ్రీ అతుల్ భట్ తెలిపారు. చక్కటి ఫోటో ప్రదర్శన నిర్వహిస్తున్నందుకు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ విభాగం మరియు వాల్తేరు ఫోటోగ్రాఫిక్ సొసైటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ ప్రదర్శనలో 1940వ సంవత్సరం నుండి 2023వ సంవత్సరం వరకు వాడుకలో ఉన్న వివిధ పురాతన కెమెరాలను ఈ ప్రదర్శించారు. ఈ కార్యక్రములో డా.పిల్ల రాజారావు (వాసు) పేరున జీవిత సాఫల్య పురస్కారం సినీయర్ ఫోటోజర్నలిస్టు సి.వి. సుబ్రమణ్యం కు బండి వెంకట రమణ పేరున జీవిత సాఫల్య పురస్కారం సినీయర్ ఫోటోగ్రాఫర్ ఎన్.వి.వి.ఎస్.ప్రసాద్ కు స్పెషల్ అవార్డు సీనియర్ ఫోటోగ్రాఫర్ స్టీల్ ప్లాంట్ జి. సూర్యనారాయణ కు ఇవ్వటం జరిగింది .

ఈ సందర్భంగా వాల్తేరు ఫోటోగ్రాఫిక్ సొసైటీ సభ్యులు శ్రీ అతుల్ భట్ ని ఘనంగా సన్మానించారు.

జూలై నెల 21, 22, 23 తేదిలో మూడురోజులు అరకులో నిర్వహించిన ఫోటో వర్కషాపులో పాల్గన్న వారి ఫోటోలు ఎంపికచేసి ప్రొత్సాహక బహుమతులు ఇస్తారు. ఈ ప్రదర్శనలో అంతర్ జాతీయ గుర్తింపు పొందిన 30 మంది ఫోటో గ్రాఫర్లతో పాటు కార్పొరేట్ కమ్యూనికేషన్స్ డిపార్ట్మెంట్ ఫోటోగ్రాఫర్స్ , ప్రముఖ ఫోటోగ్రాఫర్లు తీసిన ఆర్ట్ ఫోటోలు (ల్యాండస్కేప్, వేచూర్, వైల్డ్లైఫ్, పోట్రెట్) తిలకించవచ్చు. ఆదివారం 4 గంటలకు జరిగే ముగింపు కార్యక్రమంలో, విశాఖ ఉక్కు కర్మాగారం డైరెక్టర్ కమర్షియల్ డి కె మొహంతి ముఖ్య అతిధిగా పాల్గొంటారు.

డి ఏ వి పబ్లిక్ స్కూలు విద్యార్థులు, ఉక్కునగర వాసులు అనేక మంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం లో విశాఖ ఉక్కు చీఫ్ జనరల్ మేనేజర్ జి గాంధీ, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ ఇంచార్జి ఆర్‌పి శర్మ, వాల్తేరు ఫోటోగ్రాఫిక్ సొసైటీ అధ్యక్షులు, , పి.ఎన్.పేత్, గౌరవ అధ్యక్షులు వి. వేంకటేశ్వర రావు, సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులు జగపతి రాజు, కోశాధికారి వి.వి. రామరాజు, సహాయకార్యదర్శి రమేష్ చంద్రబోస్, సభ్యులు ఐ. సన్యాసి రావు, బి.హెచ్. శ్రీనివాస, డి.వి.రమణ, బి.ఎన్.ఎస్.ఎస్. ప్రసాద్, కె.ధర్మరాజు, పి.సుర్యనారాయణ, ఎం. బ్రహ్మాజీ, జి.ఎన్.మూర్తి, ఎం. కనకరాజు, వి డెంటల్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం కూడా ఉండే ఈ ఫోటో ప్రదర్శనను అందరూ తిలకించవలసిందిగా కార్పొరేట్ కమ్యూనికేషన్స్ అధికారులు, వాల్తేరు ఫోటోగ్రాఫిక్ సొసైటీ సభ్యులు కోరారు.

# వెంకన్న ఆలయానికి శ్రావణమాసం శోభ



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉత్తరాంధ్ర జిల్లాల భక్తుల కొంగు బంగారం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి యున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం శనివారం నాడు నిజ శ్రావణమాస శోభతో కళకళ లాడింది.

నిజ శ్రావణమాసం మొదటి శనివారం కావడంతో సుదూర ప్రాంతాల నుండి భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చారు దీనిలో భాగంగా తెల్లవారుజామున కొండపైగల మూలవిరాట్ కు అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు ప్రత్యేక అభిషేకములు అర్చనాది కార్యక్రమములు పూర్తిచేసి భక్తులం దరికీ దర్శన సౌకర్యం ఏర్పాటు చేశారు.

కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు నారద మహాముని ప్రతిష్టితమైన శ్రీ వేణుగోపాల స్వామి వారి సన్నిధిలోను ఉపాలయాలలోనూ దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు అర్చకులు పీసపాటి వెంకట శేషాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు, భాగవతం గోపాల ఆచార్యులు ఆధ్వర్యంలో నిత్య పూజా కార్యక్రములు నిర్వహించారు.తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారుల సూచనల మేరకు పూర్తిగా భక్తుల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం సుమారు వెయ్యి మంది అన్న ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ విజయవాడ జోన్ డిప్యూటీ ఈవో వెంకటయ్య, ఋషికొండ దేవస్థానం సూపరింటెండెంట్ వెంకటరమణ దేవస్థానం సిబ్బంది గురవయ్య గ్రామానికి చెందిన రేజేటి సింగరాచార్యులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# మంచినీరు అడిగితే.. పోలీసులు మూత్రం తాగమన్నారు: బాధితుడు వెంకటప్రసాద్



**రాజమహేంద్రవరం:** మహిళ అదృశ్యం కేసులో ఇటీవల విచారణ ఎదుర్కొని ఆస్పత్రి పాలైన ఎస్సీ యువకుడు వడ్డి వెంకటప్రసాద్ డిశ్చార్జి అయ్యాడు. కడియం ఎస్సై తనను తీవ్రంగా కొట్టి, దుర్భాషలాడారని ఎస్సీ యువకుడు వెంకటప్రసాద్ ఆరోపించారు. మంచినీరు అడిగితే మూత్రం తాగమన్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజీకి వచ్చేందుకు ఎంత డబ్బు కావాలో చెప్పమన్నారన్న బాధితుడి భార్య శిరీష.. తన భర్తను చిత్రహింసలు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కడియం మండలంలో ఇటీవల ఓ మహిళ అదృశ్యమైందంటూ ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో చాగల్లు మండలం కుంకుడుపల్లికి చెందిన వెంకటప్రసాద్ సహకరించాడనే అభియోగంతో అతడిని కడియం పోలీసులు ఈనెల 17న సాయంత్రం విచారణ నిమిత్తం పిలిచారు. అయితే విచారణ పేరిట కడియం పోలీసులు హింసించారని అతని కుటుంబసభ్యులు చేసిన ఆరోపణలు సామాజిక మాధ్యమాల్లో శుక్రవారం హల్‌చల్ చేశాయి. అయితే, ఆ యువకుడిపై పోలీసులు ఎలాంటి థర్డ్ డిగ్రీ పద్ధతులు ప్రయోగించలేదని రాజమహేంద్రవరం దక్షిణ మండల డీఎస్పీ కె.శ్రీనివాసులు వివరణ ఇచ్చారు.

# వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుంది: ధూళిపాళ్ల నరేంద్ర



ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న పంచాయతీ ఉప ఎన్నికల్లో ఓటమి తప్పదని వైసీపీ నేతలకు అర్థమైందని, అందుకే అక్రమాలకు పాల్పడుతున్నారని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు. అధికార పార్టీ అక్రమాలు, దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతుంటే పోలీసులు చర్యలు తీసుకోవడంలేదని విమర్శించారు. అధికార పార్టీ నేతలకు వత్తాసు పలుకుతున్నారంటూ పోలీసులపై నరేంద్ర మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా అధికార, ప్రతిపక్షాలకు వేర్వేరు నిబంధనలు పెట్టారా అంటూ పోలీసులను నరేంద్ర నిలదీశారు.

దెందులూరు నియోజకవర్గం వీరమ్మకుంటలో టీడీపీ కార్యకర్తలపై దాడులను ఆయన ఖండించారు. ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి అండతో వైసీపీ కార్యకర్తలు ఈ దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి దెందులూరు నుంచి పారిపోతారని జోస్యం చెప్పారు. వీరమ్మకుంటలో దాడులకు తెగబడిన వారిపై కేసులు నమోదు చేయాలంటూ ఎన్నికల అధికారులు, పోలీసులను ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు.

## స్కూల్ బస్ కిందపడి బాలుడు మృతి



అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి వేటజంగాలపాలెంలో శనివారం విషాదం చోటుచేసుకుంది. వేటజంగాలపాలెం రహదారిపై గ్రామానికి చెందిన బెజవాడ సమర్పణ కుమార్ (2) అనే బాలుడు ఆడుకుంటూ ఉండగా అటుగా వచ్చిన ఓ ప్రయివేటు పాఠశాల బస్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

FLAT FOR SALE
2BHK
Narasimha agar
Near Raithu Bazar
1120 sft
South Facing
Car parking, Generator
2nd Floor
13 yrs Old
Price 75 lakhs.
8977899939

# సెక్స్ వర్క్ వద్దు
## కూలీ పని చేస్తా



హిజ్రాలంటే భిక్షాటన చేస్తూ బెదిరింపులకు పాల్పడి డబ్బు వసూలు చేస్తారనే నానుడి ఉంది. మదనపల్లెకు చెందిన ట్రాన్స్ జెండర్ భాను అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ ఆ వర్గానికే ఆదర్శంగా నిలుస్తోంది. చదువుకునే వయసులోనే శరీర మార్పులతో హిజ్రాగా మారిన భాను సర్జరీ చేయించుకుంది. సెక్స్ వర్క్, భిక్షాటన చేసి డబ్బు సంపాదించడం ఇష్టంలేక ప్రస్తుతం మదనపల్లె టమాటా మార్కెట్లో పనిచేస్తూ తల్లికి అండగా ఉంటోంది.













VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776